Reg. No. 1118 315681 దినపత్రిక రెండు అణాలు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD.

Vol. 30. Andhra Patrika Madras, Thursday, 15-7-43 No. 89

జర్మను స్థితిగతులు తలక్రిందులైనవి

ఓరెలువద్ద జర్మను రక్షణలను రష్యనులు భేదించిరి

కుర్స్కువద్ద తీవ్రమగు యుద్ధము

మాస్కో, జూలై 14:—

ఓరెలు - కుర్స్కు - బియల్గరాదు ప్రాంతమున తమ విజృంభణమును రష్యనులు నిలుపరించుటతోపాటు ఓరెలునకు తూర్పున ఒక ముఖ్యమైన చోట తమ రక్షణలను భేదించినట్లు జర్మను లేఖలు ఒప్పుకొన్నది. వర్షమువల్ల ఓరెలు ప్రదేశములలోనే కాక కుర్స్కు బియల్గరాదు ప్రదేశములలో కూడ చాలావరకు యుద్ధ మాగిపోయినదని కూడ చెప్పెను.

కుర్స్కువద్ద పరిస్థితులలో మార్పు

కుర్స్కుకు ఉత్తరమునను దక్షిణమునను మొదలుపెట్టిన భయంకర సమరములో కడచిన మూడురోజులు చాలా విషమమైనవని మూడురోజుల క్రిందట చెప్పిన రాయబార ప్రత్యేక విలేకరి ఇప్పుడా విషమపక్ష గడిచిందనుచున్నాడు. రష్యనులకు ఇక్కడి సంపూర్ణవిజయము సమకూరినదనుటకు వీలులేదు కాని 2½ లక్షల సేనతోను 2500 విమానములతోను 4 వేల టాంకులతోను అట్టిహోరాహోరిగా బయలుదేరిన శత్రువు కుమంచి భంగము జరిగినది. సోవియటు రక్షణలు తమ శ్రేష్ఠతలను బుజువు పరచుకొన్నవి. జర్మను లిప్పుడిక్కడ పోరాటమునకు ఎక్కువ సేనను పంపవెఱచి కొద్దిసేనను పంపుచున్నారు. మొదలుకు ఇప్పటికి ఇది గొప్పమార్పు అని చెప్పక తప్పదు.

బియల్గరాదు ప్రదేశము

ఓరెలుప్రదేశమున శత్రురక్షణల భేదనమున కన్న కుర్స్కు ప్రదేశమున శత్రువు పెద్ద సేనను పంపుటకేభయపడుటకును తోడుగా బియల్గరాదు ప్రదేశమును శత్రువు హీనస్థితిలో నున్నాడు. పైగా బుదు ప్రదేశములలో బియల్గరాదు ప్రదేశముశత్రుపురోగమనమునకు చాలా అనుకూలముగా నుండెను. అందువల్లనే అతను సందుచేసికొని ముందుకు పోగలిగెను. కాని యిచ్చట ఒక ముఖ్యమైన స్థలమున శత్రువును పారియటు సైనికులు, యథాస్థానమునకు మరలించివేసిరి. అదృష్టమువల్ల జయము లభించెనేమో అని శత్రువు ప్రయత్నపడుచున్నట్లున్నదేకాని బలసంపదవల్ల వ్యూహరచనా పాటవమువల్ల విజయంకలుగునను నమ్మకము ఏర్పోశమునను వున్నట్లులేదు.

కుర్స్కు ప్రదేశమున యత్నభగ్నములు పొందిన శత్రువు ఎక్కువ విచ్చలవిడిగా ఏమియు చేయుటలేదనియు ఒకచోట 400 మంది జర్మనులు మరణించిరనియు వారివి కొన్నిటాంకులు పాడిదైనవనియు సోవియటు ప్రకటన తెలుపుచున్నది. బియల్గరాదు ప్రదేశమునుమాత్రము జర్మనులు పురోగమనమునకై సర్వమును ఒడ్డుటకు సిద్ధముగా నున్నారటకాని రష్యనులు మొండిగా అడ్డుపడుటవల్ల వారి ఆటలు సాగలేదు.

అట్లాంటిక్ ఛార్టరు సవరణ అనవసరం

చర్చిలు ప్రకటన

లండను, జూలై 14:—

అట్లాంటిక్ ఛార్టరును అమెరికను కాంగ్రెసు గ్రహపరుపక పోవుటచేతను, సంధి షరతులను నిర్ణయించు సమయమున సదరు ఛార్టరులోని కొన్ని క్లాజులు మిత్రమండలిలో చేరియున్న దేశముల స్వాతంత్ర్యమునకు కట్టుబడినవిగా నుండుట చేతను, ఆ ఛార్టరును సవరించుటకై చర్చిలు రాయబారములు ప్రారంభింపవలెనని పార్లమెంటులో నేడు సూచింపబడెను.

చర్చిలుగారు ప్రత్యుత్తర మొసంగుచు యిట్టి రాయబారములను ప్రారంభింప వీలులేదని చెప్పెరు.

సంధిపత్రము చర్చకువచ్చునపుడు చాలా ఉపద్రవకరముగా పరిణమించు విధముగా ఛార్టరునందలి మొదటి రెండుక్లాజులు మిత్రమండలిదేశములకు బంధించునను విషయము చర్చిలుగారికి తెలియునా? అని ఒక పృచ్ఛకుడడుగగా, దానికంటే తలకెపన కాయుగా నున్న విషయములు మరెన్నియో కలవు అందరమూకలిసి ముందుకు పోవుటకు మార్గదర్శకమగు కొన్ని యభిప్రాయములను, సిద్ధాంతములను ఛార్టరు సూత్రప్రాయంగా నిర్వచించుచున్నది. ఈ ఛార్టరును అమెరికాగాని, బ్రిటనుగానిఅధికారరీత్యా గ్రహపరుపలసిన అగత్యమేమియులేదు అని చర్చిలుగారు చెప్పిరి.

నిన్న వారిని 20 మైళరుటాంకులు 80 సాధారణటాంకులును నష్టనూచపరుచెనని.

ఓరెలు కుర్స్కుల మధ్య సోవియటు వశమైన ఒక స్థలమునకు 8 సార్లు తిరుగుదాడులు సలిపియు శత్రువు లాగికొన జాలకపోయెను కాని అతడు తన సేనను పునర్వ్యవస్థీకరణము చేయుచుండుటవల్ల తిరిగి పురోగమనమునకు పాటుపడునని ఊహింపవలసివచ్చుచున్నది. మాస్కో, జూలై 15:—

చివరకు మొదటిన సోవియటు ప్రకటనలో విశేషములు. "నేడు బియల్గరాదు ప్రదేశమున టాంకు సహాయము గల శత్రుకాల్బలములు చాలాసార్లు దాడి సాగించెను. గాని నష్టము తప్పితే లాభము పొందలేదు ఒకచోట నూరు జర్మను టాంకులు నాశనమైనవి. సోవియటు తిరుగుదాడులవల్ల నేడు హతులైన సైనికులు సైనికాధికారులు రెండు వేలమందికి తక్కువ యుండరు.

ఓరెలు-కుర్స్కు బియల్గరాదు ప్రాంతమున జూలై 13వ తేది 158 శత్రు విమానములు కూలెను. ఇదివరకు చెప్పినట్లు 13 కావు.

మంగళవారం రాత్రి జర్మను కేంద్రమగు ఓరెలు ధ్వంసమగు సోవియటు విమానదాడికి లోనైనది."

భారతపత్రికలకు స్వేచ్ఛ ఎక్కడిది?

సర్. సుల్తాన్‌గారికి శ్రీనివాసన్‌గారి సూటిప్రశ్న

ప్రకటన శాఖాసభ్యుని ఆత్మసంతృప్తి

భారతపత్రికా సంపాదకులసంఘ సమావేశంలో ప్రభుత్వ ప్రచురణ శాఖా సభ్యులు సర్ సుల్తాన్ అహమ్మద్‌గారి ఉపన్యాసమైన వెనుక, సంపాదకుల సంఘాధ్యక్షులగు శ్రీ కె. శ్రీనివాసన్‌గారు సమాధానపూర్వకముగ మాట్లాడుచు భారతదేశములో పత్రికలకు స్వేచ్ఛలున్నదని ప్రభుత్వసభ్యుని వాదము నంగీకరింపజాలమనిరి.

శ్రీ కె. శ్రీనివాసన్‌గారిట్లు చెప్పారు:— పత్రికా సంపాదకుల తరపున మీకు స్వాగతము. మీ ప్రచారశాఖ విషయమై మీరితదూరము దెలుపుట ప్రశంసనీయము. సర్ అక్బర్ హైదరీ మృతి నాటనుండి వాలాకాలాలు ప్రచారశాఖకు ఒకపెద్ద లోటు కనుపడెను. ఇది అందరకూ సంతాపకర విషయమే. సర్ సి. పి. రామస్వామి అయ్యరుగారున్న కొలది నాకును నేను విస్మరించలేదు. అన్న దేశములందును ప్రచారశాఖ యొక్క ఆగత్యము నాలుగ గుర్తించబడెను. యుద్ధము వచ్చిన ఎన్నాళ్ళకోగాని మన దేశమునం దది పృచ్ఛించబడలేదు. ఒక పారధి లేక దాని కర్మమునకది వదలివేయబడెను. దీనిపై పెత్తనము సర్వాధికార భాగ్యతగల హోమ్‌డిపార్టుమెంటుకు అప్పజెప్పబడెను. ఫలితము జగద్విదితమే. ప్రచారశాఖ భారతదేశమునకు ప్రియమైన నాయకుల మిత్రదేశములందు దూషించుటతో కార్యరంగమున దిగెను. రాజకీయము అన్నచేరు నన్న ప్రతి వార్తకు నిషేధములు వచ్చిపడెను. యాయోషిపర్ రచనల సందర్భమున ఈ సుధ్యత చెలసిన నిషేధము నీతికన్నితిక్కి నుకొనుచును. ఇటువంటి ఉత్తర్వుల మా పైకి రోలకుండా శాంతచిత్తములతో సంపాదకులు తమ కృత్యములు నెరవేర్చు గట్టుటకు సర్ సుల్తాన్‌గా రేమి చెప్పగలరు? అదితమ భాగ్యతగాదని వారనలేరు గదా! ఇంకొకరికి మోసిగా వారు వ్యవహరించరాదు. సామర్థ్యమునకు బాధ్యతలు వివిధ వ్యక్తులకు అప్పజెప్పబడి యుండవచ్చును. ఇంతవరకు చేతలు నలుపుకుంటూ కూర్చున్న దానికి చేతగానితనమునకు దాని నెత్తి మీపుట ఏమి భావ్యము? మచ్చునకు టర్కియనియా బజయోత్సవమును తీసుకొందము. టర్కియనియాలోని మిత్రవిజయములు ఆర్భాటముగ ప్రచురించుచు ప్రత్యేక సంచికలు ప్రచురించువలెనని మమ్ముల నడిగిరి. అందుకు కారణమునకు పక్కిట్లను ఇష్టురా అని చీఫ్‌ఎడిటరు నడిగినపుడు అది అంతతితో స్వస్తి చెప్పబడెను. అది యట్లుండుడు. ఒకనాడు మేము పత్రికనాపి ఆ రోజున మిగిలిన కాగితమును దానికి వినియోగించవలెనట. వహ్వా — ఈవిధమున ఆయిన మీకును నాకును సమయోగ్యముగాని, సహకారముగాని కుదురుట సాధ్యముగానిది.

మీకు ప్రసక్తివద్దు

సర్ సుల్తాన్ అహమ్మద్‌గారి భావిభార్య క్రమ మేమో భావ్యమాత్రముగనే అనుడు— మనకు తెలియనది. వారు వెలయించబోవు సలహాసంఘమువల్ల ఏమో ఒరగనున్నదని మేమనుకొనము. సంపాదకులను దానికి దూరముగ నుంచనిమ్మని వారిని కోరుచున్నాను.

పత్రికాసంపాదకులు సాలుకు అధమము నాల్గుసారులైన కలుసుకొందురు. ఆసమయమున వారికిగూడా ఆహ్వానమొసంపెదము. ఆయన అవసరమని తోచినపుడు వచ్చి మాతోగూడా మంచిచెడ్డల మాట్లాడించుకొనవచ్చును. మాసంఘము బాధ్యతగలదని వారికి తెలియును. ఆరునెలలకొకతూరి సమావేశ మొనర్చబడు వివిధ పెద్దల సమావేశములకన్న సంపాదకులు కలియునప్పుడు వచ్చి సంప్రతించుట వారికి హెచ్చుప్రయోజనకారిగాగలదు.

స్వేచ్ఛ ఎక్కడ?

మీరేమో భారతదేశమునం దేమో స్వతంత్రమనిరి, స్వతంత్ర పత్రికలు స్వేచ్ఛయున్నదని అనిరి. యుద్ధకాలమునందే దేశమునందు గాని ఎన్ని నిర్బంధములున్నవో ఇచ్చట అంతకుమించి లేవనియుండిరి. మేము మీతో యిందు ఏకీభవించలేము. దీనిని చాలకాలముగ భారతదేశమందలి యుద్యోగులు పెద్దజేసి చెప్పుచున్నారు. టర్కీ సంపాదకులు వచ్చినపుడు దీని సొగసు మరింత బయటపడినది. వారేమో వ్యాఖ్యానములు గ్రాసిరి. ఏమేమో స్వర్గధామమున సంచరించుచుండి మనుకొనిరి. మా ఆదర్శము టర్కీ పత్రికలుగావు, బ్రిటిషు అమెరికా పత్రికలు. భద్రతకు పెట్టబడిన నిషేధములు శప్త వారికిలేదు. నిషేధములు లేవు. అట్టి స్వేచ్ఛ మేము గోరుచుంటిమి.

ఇక చలనచిత్రములమాట మా చెదము. అన్యాయముగ విధింపబడిన కోత మూలక మిగ దక్షిణాది ఫిల్ములు క్లిష్టస్థితియందున్నవి. తాపర్‌గారి రాకవల్ల ఇట్టి స్థితి నుండి వారు బయటపడిస్థితులు ఏర్పడగలదని ఆశించుచున్నాను.

సత్యస్ఫురకము

సత్యమును గ్రహించి వేయరాదని సుల్తాన్‌గా రెంతదూరమో చెప్పిరి.

ఒకరి కొకవిధముగను మరియొకరికి మరియొకవిధముగను దెలుపు ప్రచారమార్గములు లెగటూర్చిరి. వారికి నామనవి ఒక శ్రేయ! వారి డిపార్టుమెంటులోని రికార్డులను తీసి వా రొక్కసారి చూచునో కనును. అంతే ముఖ్యముగ గత పన్నెండుమాసములవి. దేశమునకు వచ్చు-దేశమునుండి వెడలు వార్తల సందర్భమున వచ్చిన నిషేధములకు అసమ్మతిని ప్రత్యేక విలేఖరులు సంపాదనలు ఎన్నిసార్లు తెలిపిరో అవగతమవగలదు. సత్యమును త్రిప్పి కొట్టరాదని వా రన్నదానితో మ మేకీభవించుటకు ఆక్షేపణ లేదు.

నిగ్రహము

యుద్ధకాలమున, క్లిష్టకాలమున మా పత్రిక కంతేమో ఓర్పును గడపరచినవి సర్ సుల్తాన్ గారు చెప్పిన ఉత్తమ సిద్ధాంతములను వారి శాఖవారు అవధరణలో చూపగలిగినంతవరకూ మా సహకారము వారి కెప్పుడునూ ఉండనే ఉన్నది. ప్రజలకు మాకు గల బాధ్యతలను నిర్వర్తించిన వారమగుదుము.

మీ బాధ్యతలు మీరు నెరవేర్చండి

మీ హక్కులను నేను కాపాడెదను



ప్రచారశాఖామంత్రి సర్ సుల్తాన్ అహ్మద్‌గారి క్రింది విధముగ ఉపన్యసించారు:—

నేను నా మాటలలో యెంత పొగడ్త మను చూపితినో చేతలలోగూడా అంతే పొందవలసియున్నది గనుపరచుటకు ఇచ్చటికి వచ్చితిని. నాచేతనైనంత సహాయము మీకు చేయదగనియు మీచేతనైనంత సహకారము మీరు నెయ్యవలెననియు నేను కోరియుంటిని.

సలహాసంఘాలు

అయితే పత్రికలవారితో సన్నిహిత సంబంధమును తెచ్చుకొనుటకు ప్రచార సలహా సంఘమును నియమించుచున్నాను. ప్రచారశాఖకు సంబంధించిన సామాన్యవిషయములను ఆ రెండు సమావేశములకు ఒకతూరి వీరు కలసి చర్చింతురు. ఇందు కేంద్ర శాసనసభ స్థానాలు సంఘసభ్యులు కొందరుందురు. దానికి తోడు బ్రిటిషు ఇండియా సుండియు, సంస్థానములనుండియూ మరికొందరు ప్రతినిధుల తీసుకొందురు.

శ్రీ కె. శ్రీనివాసన్, సర్ ఫ్రాన్సిస్‌లో, పోథన్ జోసఫ్, మిసెస్ శాంతిఘోష, ఎం. ఎన్. రాయ్, బక్షిత్, మరి ఇద్దరు దేశభాషా పత్రికా సంపాదకులను ఇందు సహోద్యోగులుగా సంవర్ధపరచవలసినదిగ కోరియుంటిని పత్రికావిలేఖరుల సలహాసంఘము జోడానిని నియమించుచున్నాను. వీరు మా సహకారకులుగా కలసి పనిచేసి నిర్వర్తిస్తారు. వారి కష్టనష్టములను చర్చించుకొనవచ్చును.

నేను తెలుసుకొనినది

నాకాలమును చాలభాగము నాశాఖలో ఏమి జరుగుచున్నదో తెలుసుకొనుటకే వినియోగించవలసివచ్చినది. ఉద్యోగుల తత్వములో గాని, శాఖలో ఎన్నిలోట్లుండినవూ అని సవరించలేనివిభాగము. మాకు విమర్శలు వచ్చుచున్నవి. గాని అంతతీవ్రమైనవిగావు. క్రొత్తరచనకు సూచనలకు పుంతలకు మాశాఖ వ్యతిరేకముగ లేదు. ఒకపనిచెప్పిన దానిని కాదనిగూడా అనలేదు.

కార్యభారము

ప్రచారశాఖలోని కార్యభారము జైవిధ్యము హెచ్చిపోయినది. పై ఉద్యోగులకు ఇదంతయు వివరముగ పర్యవేక్షించు సామర్థ్యములేకున్నది. వ్యవధి నాలుగన్నది పెద్ద ఉద్యోగులు నిర్మాణరచనకు వారి బుద్ధిని వినియోగపరచి నిత్యకృత్యభారమును త్రిగుణ నాసంకల్పము. ఇందుకు వారిమ అవసరమున్నవే. ఈ ఏర్పాటులన్నియు పూర్తి అయినజనుక ఇంకనూ మార్పు లేమైన అవసరమగునో నేను స్వయముగ చూచుకొందును. వివరముల నిట ఏకరువుపెట్టను.

"గెబ్బెల్సును మించెదము"

ప్రచారమునందు అనుభవజ్ఞులు అగుదు. అనుభవమువలన మీకు విఖ్యాతి లభించును. అనుభవమే వారి ఆస్తి. సర్ గెబ్బెల్స్ యన్నాటువంటి దేశమైనచో ఏమి చెప్పినను నేడవాక్యమును గనే పరిగణించవలెను. వ్యతిరేకులగతి చేయునికే ఎక్కడ. మీరన్నట్లు ఒక్క గెబ్బెల్సుసాక్షి కాదు. మనము అతనిని మించగలము. వారి వారి అసత్యములను అనేకమారులు ఖండించితిమి. సత్య, స్వాతంత్ర్యముల ఎడల మన మర్యాదలేము అవకర్తలమై మాట్లాడినచో, అసత్యములకు ప్రోవు అనువారిని తలదన్నగలము గాని అతని వైఖరినే అవలంబించిన విఫలులౌదుమనుట నిశ్చయము.

విమర్శలు

మీరుచేయు విమర్శలు నిర్మాణాత్మకమైనవిగావలెను. ఊరకయాక్షేపించి ప్రయోజ

(8..వ పేజీ చూడుడు)

సిసిలీలో మిత్రసేనల శీఘ్ర పురోగమనము

కటానియా, అగ్రిగంటో నగరాలకు ప్రమాదము

అక్షసేనలు సిసిలీనుండి ఉపసంహరించుకొనునా?

లండను, జూలై 15:—

సిసిలీలోని అమెరికా సేనలు వాంటిఅలిబిరోమో, కామిసో నగరాలను స్వాధీనపరచుకొనినవనియు, అచ్చటనుండి అగ్రిగెంటో పైపునను 15 మైళ్ల దూరము ముందుకు నడచినవనియు అధికారప్రకటన గావింపబడినది: అగ్రిగెంటోలో అక్షరాజ్యాలసేనలు ప్రతిఘటనకై కేంద్రీకరింపబడుచున్నవి.

మిత్రసేనలు లికాట, అగస్టునగరములు దాటి కతేనియా సమ్రదేశము ప్రవేశించినవి. కతేనియానగరం ఇంక 12 మైళ్ల దూరమున మాత్రమే యున్నది. నేటిదినం ఉదయం మిత్రసేనలు కతేనియాపై ఫిరంగి గుండ్లను క్రేల్చినవి. ఈ ప్రాంతమున అక్షసేనలు యుద్ధాలోట్ల సంచలనం అధికముగ మన్నదనికూడ వార్తవచ్చినది. ట్యూనిసియా యుద్ధములనే ఇచ్చటకూడ ఈ సమ్రదేశములందు మిత్రసేనలు త్వరితగతిని పురోగమనం సాగించునని ఊహింపబడుచున్నది. ఇంతవరకు వచ్చిన వార్తలనుబట్టికూడ శత్రువుల ప్రతిఘటన అల్పముగ నున్నదనియే తెలియుచున్నది. శత్రురక్షణలుకూడ అంతబలవంతమైనవిగ లేవు. ఈప్రాంతంలో మిత్రసేనలు విమానబలం అధికంగ వున్నందున పురోగమనం త్వరితగతిని సాగునని ఊహింపబడుచున్నది. అచ్చటనున్నట్ట మిత్రమండలిపక్షపు గోరిల్లాలో రహస్యమగువిధమున శత్రురక్షణలను ధ్వంసముచేయుచు అపారమగు నష్టం కలుగజేయుచున్నారు.

ఫ్రాన్సుసేనల రాక

ఫ్రాన్సుసేనలు సిసిలీలో దిగినవనియు, దండయాత్రయందు ఈసేనలుకూడ పాల్గొనుచున్నవనియు అధికారప్రకటన గావింపబడినది.

ఖైదీలు

ఇప్పటికి సిసిలీలో 12 వేలమంది ఖైదీలు పట్టుపడినవనియు, మీకిలో 8000మంది ఖైదీలను అమెరికాసేనలు పట్టుకొనినవనియు తెలియుచున్నది.

విమానదాడులు

13వ తేది రాత్రి నీలాకాలేనియా విమానాశ్రయాలపై తీవ్రమగు విమానదాడులు జరుపబడెననియు, ఈసందర్భమునే రెండు శత్రు వర్తకనౌకలు, రెండు డిస్ట్రాయర్లు మునుపబడినవనియు 42 శత్రువిమానాలు 7 మిత్రవిమానాలు నష్టమయినవనియు ప్రకటింపబడినది.

పదవభాగం వశమైనది

సిసిలీలో ఇప్పటికి పదోభాగం మిత్రసేనల వశమైనదని చెప్పవచ్చును. చెప్పతగినంత శత్రుప్రతిఘటన లేకయే మిత్రసేనలు పురోగమనం సాగించుచున్నవి. మిత్రసేనలలో నష్టంకూడ అత్యల్పంగ వున్నది. దండయాత్ర ప్రారంభముకాగానే కోస్తాప్రాంతాలను వదలివోయిన సిసిలీప్రజలు మరల ఆక్రమిత ప్రదేశాలకు తిరిగి వచ్చుచున్నారు. వీరికి ఆహారపదార్థాలు ఇవ్వబడుచున్నవి. వీరు మిత్రసేనలతో సంపూర్ణమగు స్నేహభావముతో మెలగుచున్నారు.

అక్షసేనలు సిసిలీ ఖాళీచేయునా?

బర్లిను లోనగరములందున్న ప్లాకుహోం పత్రికల విలేఖరులు అపత్రికలకు పంపిన వార్తలనుబట్టిసిసిలీనిఖాళీచేయుట అక్షసేనల ఉద్దేశమైనట్లు తెలియుచున్నది. ప్లాకుహోంనందలి టిప్‌టినిగ్ పత్రిక బర్లినునగరంలో సిసిలీ దండయాత్రవిషయమై ఉత్సాహంపూర్తిగ నల్లబడినదని వ్రాయుచున్నారు.

సిసిలీ యుద్ధం మిసుల ప్రాముఖ్యమైనదని జర్మనులు గ్రహించుచున్నారనియు, పరిస్థితులు విషమముగ నున్నదని ఇటలీ ప్రజలు సంతరించుచున్నారనియు ఎ స్సెను నేపథ్యం లీటరుపత్రిక ప్రాయుచున్నది.

జెనరలు ఐసెనహోవరు

జెనరలు ఐసెనహోవరుగారు సిసిలీ పర్యటనము ముగించి ఉత్తర ఆఫ్రికాకు తిరిగి వచ్చిరని ప్రకటింపబడినది. వీరు ఆమెరికా కేంద్రసేనల కేంద్రమునను చూచిరి. మిత్రసేనలలో పరస్పర ఐకమత్యము సహకారభావము అధికముగ నున్నదని వీరు అభిప్రాయం తెలిపిరి.

జెనరలు జనెగ్లాండరు

జెనరలు జనెగ్లాండరు, రు మంగళవారం రాత్రి ఒక యుద్ధనౌకలో సిసిలీ చేరుకొనిరని ప్రకటింపబడినది.

రష్యాకు ఇంగ్లాండు బట్ట

లండను, జూలై 14:—

50 లక్షల హౌసులనిలువగల బట్టనుస్యాప్రజల అవసరముకొరకు బ్రిటిషు ప్రభుత్వం ఎగుమతి చేయుచున్నది. 25 లక్షల రోసులను ఇందుకు గాను బ్రిటిషు ప్రభుత్వము పెట్టుబడి పెట్టెను.

'భారత అసంతృప్తిని తొలగించవలెను'

మెట్రిపాలిటను హెచ్చరిక

కాంగ్రెసుకు అవకాశ మొసంగవలసిన అవశ్యకత

కలకత్తా, జూలై 14:—

బ్రిటిషు విమానరీలు గావించిన ప్రకటనవిషయమై అభిప్రాయమడుగగా, సదరు ప్రకటనలో సంతకముచేసియుండిన ఇండియా మెట్రిపాలిటను కేవరెండు ఫాదర్ కోట్‌గారిట్లు చెప్పిరి:—

భారతదేశమునకు బాధ్యతాయుత స్వపరిపాలన మొసంగు విషయమై బ్రిటిషుప్రభుత్వము గావించిన వాగ్దానము మనఃపూర్వకమైనదని సర్ స్టాఫర్డ్‌క్రిప్సు ప్రకటనవల్ల నిస్సందేహముగా తెలియుచున్నది. ఆ గారంటి యింకను నిలచియున్నది. రాజ్యాంగవిధానమును తయారుచేయు పనిని యుద్ధానంతరము వరకు ఆపియుంచుట చేత భారతీయులకు అపరిమితమగు అసంతృప్తికలిగినదనుట నిశ్చయము. అత్యంత శోచనీయములగు దౌర్జన్యకార్యములకును, విధ్వంసకార్యములకును కారణభూతమైన పద్ధతితో తమకు సంబంధము లేదని ప్రకటించి రాజ్యాంగవిధాన నిర్మాణమునకు గానుయితర రాజకీయపక్ష మూలవారితో స్వేచ్ఛగా రాయబారము లం జరుపు పద్ధతి నంగీకరించుటకు కాంగ్రెసు కమకాశ మొసంగవలెను. స్వపరిపాలన మేర్పడుట కత్యవసరమును, ఉపద్రవనిరోధమును ఈ పని నిర్వహించుట కెందుకు వేచియుండవలెను? ఇట్లు వేచియుండుటవలన అనవసరమగు అలస్యము జరుగుచున్నది. ఇందువల్ల దేశములో ద్వేషభావము హెచ్చినది. సుహృద్భావమును పెంపొందించుటయే నా ఆశయమగుతే చేత చాలా సరళమైన ఈవిజ్ఞాపనమును నేను మనఃపూర్వకముగా నామోదించుచున్నాను.

భారతదేశంలో ఆహారసమస్య

ఇండియామంత్రి పోతమారం

లండను, జూలై 14:—

కామన్సుసభలో నొకప్రశ్నకు ప్రత్యుత్తరమొసంగుచు ఇండియామంత్రి ఎమెరీగారిట్లు చెప్పిరి:—

రయితులు ఆహారధాన్యములను మార్కెటులోనికి రాకుండ చేయుటవల్లను, కుటుంబాదాయములు హెచ్చుటచే వినియోగము గూడ హెచ్చుటవల్లను, వస్తువుల నుపయోగించువారును, యితరులును సరుకుదాచుటవల్లను, సాధారణ సమయములలో అవసరముగానున్న ధాన్యము ఉత్పత్తియగు ప్రాంతమునుండి వినియోగమగు ప్రాంతములకు సరఫరాయగు పద్ధతులు యిప్పుడు అమలులో లేకపోవుటవల్లను, లేదా యిట్టిసరఫరాకు అవకాశములు తగ్గిపోవుటవల్లను ప్రస్తుతము భారతదేశములో ఆహారస్థితి క్లిష్టమైనది.

ఇండియాప్రభుత్వవిధానము

ఈ దుస్థితిని తొలగించుటకు ఇండియా ప్రభుత్వమువా రవలంబించుచున్న విధానమును, దేశమును ప్రాంతములుగాను 'జోనులు' రాష్ట్రములుగాను విభజించిన విషయమును గూర్చి వివరించి ఎమెరీగారిట్లనిరి:—

కలకత్తాను అవకరమగు ధాన్యము సూర్యకించుటకుగాను మధ్యప్రాంతమునందలి రాష్ట్రములు పరస్పరము ఆహారధాన్యములను సరఫరా చేసికొను విషయమున విధింపబడిన నియమములను సడలింపవలసివచ్చెను. దాచుబడిన ధాన్యమునుండి మిసులు సరుకును బయటికి దెచ్చుటకు గూడ అధికారులు చర్యలైతీసికొనిరి. ఈ చర్యలు సంపూర్ణముగా ఫలింపక పోవుటచే ఇండియా ప్రభుత్వమువారు అ. ధా. ఆహారసభవారు గావించిన విధి సలహాలను అంగీకరించిరి. పట్టణములలో లేకపోవుట అనుభవించు వలెననియు, సరుకును కంట్రోలు చేయవలెననియు దాచువారిపై తీవ్రచర్యలు గైకొనవలెననియు, అదనముగా నున్న ధాన్యమును ప్రభుత్వమువారి ఆధీనమునందున్న ఏజంట్లు సమకూర్చవలెననియు సదరు ఆహారసభ సలహానీయగా ప్రభుత్వమువా రంగీకరించిరి. స్వేచ్ఛా వాణిజ్యమును అనుమతించు సూచనను సభవారు విచారించి నిరాకరించిరి.

గవర్నమెంటు టెక్స్టయిల్ ఇన్‌స్టిట్యూట్,

వాషర్‌మన్‌పేట, మద్రాసు.

ఈ ఇన్‌స్టిట్యూటు తిరిగి ది 1943 సం॥ ఆగస్టు 2-వ తేదీ నుంచి ప్రారంభింపబడును.

టెక్స్టయిల్సులో యీ దిగువ పేర్కొనబడిన కోర్సుల ప్రవేశమునకు దరఖాస్తులు ది 1943 సం॥ జూలై 22-వ తేదీ వరకు తీసుకొనబడును:

(1) లాగడ హ్యాండు లూం వీవింగ్‌లో ఆర్టిజన్ కోర్సు మాదిరి వీవింగ్ ఇన్‌స్ట్రక్టర్సు కోర్సు: ఇది పదిమాసముల కోర్సు. (ఎనిమిదవ తరగతి అంతకుమైన చదివినవారి దరఖాస్తులకు ఆధిక్యమివ్వబడును).

(2) చేతి అల్లికపనిలో ఆర్టిజన్ కోర్సు: ఇది పదిమాసముల కోర్సు.

(3) టీచర్సుకు స్పెషల్ కోర్సు:—మాస్టారులు చేయుగ్రంథులపై గుడ్డలను బాగా నేయుగలిగి చెకిపనే వృత్తిగా గల 20, 30 సం॥ల వయస్సుగలిగినట్టివారికి మాత్రమే ప్రవేశించిన తేదీ నుండి యిది అయిదుమాసముల కోర్సు. యీ కోర్సుకు 20 మంది అభ్యర్థులను మాత్రమే తీసుకొనబడును. వారికి

(1) మద్రాసునకు, తిరిగి స్వస్థానమునకు ప్రయాణము చేయుటకు ప్రయాణపు ఖర్చు లివ్వబడును.

(2) తిన్నగు ప్రాంతేకాలంలో వారికి నివాసమునకుగాను నెలకు రూ 25/-బు అలవెన్సు యివ్వబడును.

(3) ఇన్‌స్ట్రక్షనల్ మెటీరియల్సు, నోటుపుస్తకాలు పెన్సిళ్లు కొనుక్కొనుటకు రూ 10/-బు యివ్వబడును.

పిరిలో ఐదునురిని జాకార్డు నేతలో, ఐదుమాసముల స్పెషల్ కోర్సునకు తీసుకొనబడుదురు. మిగిలినవారిలో ముగ్గురిని గుడ్డలను చలవచేయుట, రంగవేయుట, అద్దకము, (చేతితో చేయుట)లో మూడుమాసముల తర్ఫీదు నిచ్చుటకు తీసుకొనబడుదురు. ఈ తర్ఫీదుకాలములోకూడ నివాసపు అలవెన్సు యివ్వబడును.

పూర్తు చేయబడిన యీ నిర్ణీత దరఖాస్తు ఫారమునకు, ప్రాస్పెక్టసుకు, ప్రిన్సిపాలు, గవర్నమెంటు టెక్స్టయిల్ ఇన్‌స్టిట్యూట్, వాషర్‌మన్‌పేట, మద్రాసునకు, మీ అడ్రసు వ్రాసి, చీటీ అంటించబడిన ఒక కవరును పంపుచూ వ్రాసుకొని తెప్పించుకొనవచ్చును.

మార్పు చేయబడిన యీకోర్సులయొక్క పూర్తివివరములు, త్వరలో జారీ చేయబడు సవరణ ప్రాస్పెక్టస్‌లోను, ప్రభుత్వప్రకటనలోను వివరింపబడును.

ఇదివరకే ఈ యిన్‌స్టిట్యూట్‌లో ప్రవేశమునకు దరఖాస్తు పెట్టుకొనిన అభ్యర్థులు, యీ మార్పుచేయబడిన కోర్సులలో వారికి ఏ కోర్సు యిష్టమో, వెంటనే ప్రిన్సిపాలునకు తెలియజేసుకొనవలెను.

మద్రాసు
14-7-43

WANTED

WANTED 350 CANDIDATES FOR Training of Railway services as Guards Station Masters, Signallers, Ticket-Collectors etc. Free quarter. Railway fare paid. Scholar ship Rs. 120/-. Apply with -/1/6 to Director, All-India Railway Commercial & Telegraph School, Daryagunj, Delhi.

MATRIMONIAL

మంచి ఆస్తికలిగి గవర్నమెంటు ఉద్యోగములో నెలకు రు 200 లు సంపాదించుచున్న ఒక తెలగకులస్థుని (widower) వివాహమాడుటకు అందవతియై యింగ్లీషు చదివి సుమారు 25 ఫంక్షనులుగల ఒక ఆంధ్ర తెలగకన్యక కావలెను. వివరములకు:— బాక్సు నెం. 805 c/o ఆంధ్రపత్రిక, మద్రాసు.

పోయినది

పశ్చిమగోదావరిజిల్లా అఫిషియల్ రిసీవరుగారిచే యివ్వబడిన రశీదు బుక్కు నెం. 18350 వరకు చించబడినది, ఉంచబడిన సంచితో సహా పవరుపేట రైల్వే స్టేషనులో ది 12-7-43 తేదీని పోయినది. దొరకినవారు దయచేసి వాపసుచేసిన బహుమానం యివ్వబడును.

ఎస్. వి. అప్పారావు,
C/O మం. చంద్రశేఖర్, ఏలూరు

నోటీసు

మద్రాసు స్మాల్ కాజు కోర్టు
సూటు నెం. 1160 ఆఫ్ 1943.
వాది:—సి. ఆర్. కందస్వామిపిళ్లై.
ప్రతివాది:—జి. సుబ్బారావు

ఇందుమూలముగా ప్రతివాదికి తెలియజేయునదేమనగా రూ 333-10-6 లు ఖర్చులతో సహా రాబట్టుకోటానికి వాదిచేసిన యీదావా రెండవజడ్జిగారిసమక్షమున విచారణకు 22-7-43 తేదీకి వాయిదావేయబడినది.

మద్రాసు, 13-7-1943. } సి. వాసుదేవన్, వాదితరపు అడ్వకేటు.

రూ. 1,000 లు వందెం

అద్భుతమైన పరిశోధన

మాజిక్ ఉంగరం

మాజిక్, కనికట్టువిద్యలూలంగా తయారుచేయబడిన యీ ఉంగరం అద్భుతమైన కార్యాలను చేస్తుంది. అపాయం, రోగం నుండి కాపాడుతుంది. దుష్టగ్రహ లేమి పనిచేయలేవు. ప్రణయం, వ్యాజ్యాలు, సేవలలో జయంపొంది, మితిలేనిధనం ఆర్జించగలుగుతారు. వేయేల ఈ ఉంగరం మీకు అంగరక్షకు. వెల రు 1-15-0 లు పోస్టేజీ వేరు. గుణంలేదని ఋజువుచేస్తే వెల వాపసు. 2 (2-30

SHRI RATNAGIRI SWAMI,
P.B. No.282, (A.P.M.) LAHORE

మెన్సో గవర్నమెంటు రిజిస్టర్డు. ఋతుస్రావం మీ కారణంవల్ల నిలిచిపోయినా, 6 గం॥ లలోగరిచేస్తుంది. ఖరీదురు 2/8. పి.పి.11 అ. ఇంగ్లీషులో ప్రాయబడు. విదేశములకు పి.పి.పి. అంగీకరింపబడును.
Dr. U. N. CHAKRAVORTY, (A. P. 1)
126/2, Hazra Rd., Kalighat.
పాటిస్టులు:—అప్పా అండ్ కో, యిస్లప్లనేడ్, మద్రాసు. హరి అండ్ సన్సు, 93 బ్రైబజారు, మద్రాసు.

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్ల బట్ట, నడుమునొప్పి, ఋతుసంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి విధేయ సింధూరము నుంచి బలమును కలుగజేయును
శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

శిరోజములను పెంచుటయు పెదదునకు నల్లదన మిచ్చుటయు ఓషధులతో చేయబడిన అపూర్వమగు తైలమూన.
విజయా కెమికల్సు, తిరువన్నామలై.

గంటలవంచాంగం

స్వభానువత్సర ఆషాఢ శు॥ చతుర్దశి 1943 సం॥ జూలై 16 శుక్రవారం

శు॥ చతుర్దశి 10-1 మూల ను 2-20 తర్వాత ఉ 12-49 ల 2-20 కు. దక్షిణాయన పుణ్యకాలం.

శు॥ పూర్ణిమ జూలై 17 శనివారం

శు॥ పూ॥ రా॥ 7-41 పూర్వ ఉ 12-51 తర్వాత రా 8-18 ల 9-48 కు.

ఆంధ్రపత్రిక

స్వభానువత్సర జ్యేష్ఠ శు॥ త్రయోదశి గురువారము

ప్రతిష్టంభన — మిషనరీల విజ్ఞప్తి

రాజ్యాంగప్రతిష్టంభనను వెంటనే తొలగింపవలసిన అవశ్యకతను గురించి ఈ దేశమునందలి బ్రిటిషు మిషనరీలలో కొందరు గావించిన విజ్ఞప్తి బ్రిటిషు అధికారవర్గమున కెంతవరకు నచ్చునో చెప్పుట కష్టము. చర్చిలు ఎమెరికా ప్రభృతులు, కాంగ్రెసును, కాంగ్రెసుతో బాటు భారతస్వాతంత్ర్యోద్యమమును అణగద్రొక్కితి మని సంతసించు, దేశ యంతయు నిప్పుడు ప్రశాంతముగ నున్న దనియు ప్రజలందరు నితర తలంపులవదలి బ్రిటిషు ప్రభుత్వపు సంగ్రామ ప్రయత్నములకు సంపూర్ణ హృదయముతో తోడ్పడుచుండి రనియు, ప్రపంచమునకు చాటుచు అమెరికా వంటి దేశములలో ప్రజలను "జోకొట్టు"చుండిరి. బ్రిటిషు మిషనరీ ప్రకటనయందు "బ్రిటనుపై అనుమానమును అసంతృప్తియు అధికమైన" వనియు, ఇవి ప్రజాబాహుళ్యమున "ఆంగ్లేయులపై తీవ్రద్వేషముగ కూడ పరిణమించుచున్న వని"యు వెల్లడించిరి. ఈ విజ్ఞప్తివలన బ్రిటిషు ప్రభుత్వవిధానమున ఏ విధ మగు మార్పు గాని కలిగినను కలుగక పోయినను, బ్రిటిషు ప్రచారము చల్లుచున్న 'మచ్చుమందు' నుండి ప్రపంచము మేల్కొని, నిజస్థితులు కొంతవర కైనను దెలియగలదు.

కాని, ఈ మిషనరీలు గూడ భారతజాతీయనాయకుల పైఖరిని సరిగ అర్థ మొనర్చుకొనినట్లు లేదు. అందు ముఖ్యముగ రెండుమూడు ప్రధాన విషయములయందు వీరు దెల్పిన అభిప్రాయములు విదేశముల యందు దపోహాలకు కారణము గావచ్చును. వానిలో నొకటి, భారతీయుల అసంతృప్తికి ప్రధాన కారణమును గురించి. సంగ్రామానంతరము నరకును నూతన భారత రాజ్యాంగ నిర్ణయమును వాయిదా వేయుట ప్రజలలో అనుమానముల కలిగించెనని వీరు దెలిపిరి. కాని, రాజ్యాంగ చట్టమును ప్రజాప్రతినిధిసభ ద్వారా సంగ్రామానంతరమే నిర్వచించుటకు భారతీయులలో నెవ్వరును ఆక్షేపింపలేదు. కాంగ్రెసువారు గూడ దాని కంగీకరించిరి. అయినను, ఈ లోపుగ కేంద్రమున జాతీయ ప్రభుత్వమును నెలకొల్పి అధికారమునంతను వెంటనే ప్రజలపర మొనర్పవలెనని భారతనాయకులు కోరుచున్నారు. ఆ విధముగ నెలకొల్పబడు జాతీయ ప్రభుత్వము సంగ్రామనిర్వహణకు పూర్తిగ తోడ్పడునని గూడ వారు వాగ్దాన మొనర్చిరి. సంగ్రామానంతర మైనను పరిపాలనాధికారమును వదలుకొను నుద్దేశము బ్రిటనున కున్నచో ఈకోర్కెను నిరాకరింపవలసిన అవసరము గనుపింపదు. కాని, బ్రిటిషు ప్రభుత్వమందు కంగీకరింపక పరిపాలనాధికారమంతయు తమ చేతులందే యుండవలెనని పట్టుపట్టుచున్నారు. దానివలననే క్రిప్సు రాయబారములు విఫలమైనవి. భారతీయుల అనుమానములు తొలగనలెనన్నను, యుద్ధప్రయత్నమునకు భారత ప్రజాబాహుళ్యపు హృదయపూర్వక సహకారమందవలెననినను గూడ బ్రిటిషు ప్రభుత్వము, వెంటనే జాతీయ ప్రభుత్వ స్థాపన కంగీకరింపవలెను. ఇందు కొరకు రాజ్యాంగశాసన మార్పు లెవ్వియు గూడ అవసరము లేదు. రాజప్రతినిధి తన కార్యవర్గమునందన్నిపదవులకును ప్రజాప్రతినిధి పక్షనాయకులను నియమించుకొని, ప్రజాభీష్టము ప్రకారము పరిపాలించుట కంగీకరించిన చాలును. పరిపాలనాధికారమును వదలుకొనుటకే మాత్ర మిష్టపడుచున్నను ఈ ఏర్పాటు నంగీకరించుటకు బ్రిటిషు ప్రభుత్వమున కాక్షేపణ యుండరాదు.

ఈ దేశమందలి వివిధరాజకీయ పక్షములు తమ విభేదముల తొలగించుకొని ఏకము గావలెనని మిషనరీలు గావించిన విజ్ఞప్తిని కాదనువా రుండరు. ప్రజలయందు జేకీభావ మెపుడును వాంఛనీయమే. కాని బ్రిటను పరిపాలనాధికారమును భారత ప్రజాప్రతినిధుల కప్పగించుటకును ఈ విభేదములకును ఏ విధముగను ముడిపెట్టరాదు. అట్లు ముడిపెట్టి, భారతదేశమునకు స్వపరిపాలనాధికారమును నిరాకరించుటకే విభేదముల నొకసాకుగ నుదహరించుచున్న కొలదియు, బ్రిటిషు పదుద్దేశముల మరింత శంకింపవలసి వచ్చుచున్నవి. జాతీయవిభేదములను తన స్వార్థమున కుపయోగించుకొనుటకు బ్రిటను సిద్ధముగ నున్నంతవరకే విభేదములు తొలగుట అసంభవము. రాజ్యాధికారమును వదలుకొనుట తన కిష్టములేనపుడు ఇట్టి విభేదముల సాకుగ దెలుపుట బ్రిటనుకు కొత్తగాదు. అమెరికాసంయుక్తరాష్ట్రములు స్వపరిపాలనను గోరినపుడును, ఐర్లండు స్వాతంత్ర్యమును వాంఛించినపుడును బ్రిటిషు ప్రభుత్వ మిట్టి విభేదములనే ఉదహరించి స్వాతంత్ర్యమును నిరాకరించినది. అపుడా దేశములు విధిలేక బలము నుపయోగించి స్వాతంత్ర్యమును నెలకొల్పుకొనవలసివచ్చెను.

బ్రిటిషు మిషనరీలు తమ యభిప్రాయముల నీమాత్రముగ నైన ప్రకటించుట సంతసదాయకమే. కాని ఇట్టి ప్రకటనలపై భారతీయులు మాత్ర మెట్టి ఆశలను పెట్టుకొనవలసినదే కృతనిశ్చయం తమకు తమ మిత్రదేశాలకు యుండబట్టి అట్టిమార్పులు ఎన్నటికీ శాశ్వతం కావలనని బ్రిటిషు విదేశాంగ మంత్రి ఈడెను గారి వాక్కు కామన్సుసభలో చెప్పిరి. ఈ మార్పుల విషయమై వేయబడిన ప్రశ్నకు ప్రత్యుత్తరముగా పై రీతిని ఈడెను గారు తెలిపిరి.

భారతపత్రికా సంపాదకులసభ

లూయిసు ఫిషర్ వ్యాస నిషేధానికి అసమ్మతి

బొంబాయి, జూలై 14:—

భారతపత్రికల సంపాదకుల స్థాయిసంఘ సభ యీవారాళ బొంబాయిలో అరుగంటల సేపు జరిగింది. కన్నీనరులందరున్ను తమ నివేదికలను సభలో చదివారు. వాటినిగురించి చర్చ జరిగింది.

దేవదాసు అభినందన తీర్మానం

ప్రీకాన్సిలులో హిందూస్థాను టైమ్సు పత్రికవారు దేవదాసుగారు మొదలైనవారి పక్షమున చేసిన అపీలులో ప్రీకాన్సిలువారు దేవదాసుగారు మొదలైనవారికి అనుకూలంగా తీర్పు చెప్పినందున యీ స్థాయి సంఘంవారు దేవదాసుగారిని మనఃపూర్వకంగా అభినందిస్తున్నారు. ఈలూసు ప్రీకాన్సిలులో అపీలుచేయడంవల్ల హిందూస్థానుటైమ్సు పత్రికవారు పత్రికల సాంప్రదాయాలను స్వాతంత్ర్యాలను నిలుపబెట్టినవారైనారు. అనే తీర్మానంసభలో లేకగ్రీవంగా ఆమోదించబడెను.

ఈ తీర్మానమును సభలో అధ్యక్షుడు శ్రీనివాసన్ గారే వుపపాదించారు. దేవదాసుగారు స్థాయిసంఘంవారికి కృతజ్ఞతను తెలిపారు. రాజకీయవార్తల పరిశీలనను నిరసిస్తూ రెండవ తీర్మానమును చేశారు.

లూయిసు ఫిషర్ గారు వ్రాసిన వ్యాసాలను యిండియాలో యే పత్రికలోను ప్రకటించగూడదని ఇండియాదొరతనంవారు వుత్తరువు చేసినందులకు అసంతృప్తిని తెలుపుతూ మూడవ తీర్మానము చేశారు.

సర్ సుల్తాను అహమదుగారు

నేడురాత్రి 7 గంటలకు సభ చాలించబడెను. రేపు వుదయం 10½ గంటలకు మళ్లీ సభజరుగుతుంది. రాజప్రతినిధి కార్యవర్గసంఘంలో బ్రాడుకాస్టింగు సభ్యుడైన సర్ సుల్తాను అహమదుగారు రేపటి సభలో వుపన్యసిస్తారు.

ఇండియా ప్రభుత్వం ప్రెసు అడ్వయిజరు బి. జె. కిర్పనరుగారిని స్థాయిసంఘంవారు ప్రత్యేకంగా ఆహ్వానించినందున యీవారు మధ్యాహ్నం జరిగినసభకు కిర్పనరుగారు కూడా వచ్చారు. చర్చలలో కిర్పనరుగారు కూడా పాలుగొన్నారు.

సభకు వచ్చినవారి పేర్లు

కె. శ్రీనివాసను (హిందూపత్రిక), కె. లెంక శంభుప్రసాదు (ఆంధ్రపత్రిక), రామశాస్త్రిగోయింకా (ఇండియను ఎక్స్‌ప్రెసు), బి. శివరావు (హిందూ వారపత్రిక), పి. ఆర్. శ్రీనివాసను (స్వదేశమిత్రను) గార్లు మదరాసునుంచి వచ్చారు. కోలంరాజు పున్నయ్య (సింధు అబ్జర్వరు-కరాచీ), సర్ ఫ్రాన్సిసులో (ప్రెస్సు ఆఫ్ ఇండియా-బొంబాయి), కె. శ్రీనివాసను (స్త్రీప్రెసు జర్నలు బొంబాయి), కాముల్దాసు గాంధీ (పంచీమాతరం బొంబాయి) ఎస్. ఏ. డెల్వీ (క్రానికలు-బొంబాయి) కె. ఎస్. కరండికరు (కేసరి-పూనా) ఏ. డి. మణి, (హితవాద నాగపూరు), పి. ఎల్. సోధి (ట్రిబ్యూను లాహోరు) ఎఫ్. డబ్ల్యు. బస్టిన (పి. ఎం. గెజెటు లాహోరు) జె. దాసు గాంధి (హిందుస్థాను టైమ్సు - ఢిల్లీ) హెచ్. ఆర్. మెహరీ (సంయుక్తకర్నాటక పబ్లిక్) ఇగానుట్టైఫెన్సు (స్టేట్సుమను కలకత్తా) తుషారకాంతి ఘోషు (అమృతబజారు కలకత్తా), అమృతలాలు డి. సేఠ (జన్మభూమి) ఏ. ఎస్. సాహనీ (నేషనలు కాలు), ప్రమోద కుమార సేను (హిందూస్థాను స్టాండర్డు), సయ్యదు ముహమదు (ఓరియెంటుప్రెసు), బి. సేనుగుప్తా (యూనైటెడ్ ప్రెసు) ఏ. ఎస్. భారతిను (అసోసియేటెడుప్రెసు), గార్లు మొదలైనవారు సభకు వచ్చారు.

నేషనలు హెరాల్డుపత్రిక సంపాదకుడు కోటంరాజు రామారావు, రాయిసు ఫీచర్సు సంపాదకుడు ఏ. ఎస్, అయ్యంగారు గార్లను ప్రత్యేకంగా ఆహ్వానించినందున వీరిద్దరున్నూ కూడా సభకువచ్చారు.

సయామునకు జపానిచ్చిన సంస్థానాలు

శాశ్వత మార్పుజాబాలదని ఈడెను ప్రకటన

పెట్టుమినిస్టరు, జూలై 14:—

జపానువారు సయాముకు జాలుగు మలయ సంస్థానాలు రెండు పాత సంస్థానాలు యిచ్చి చేసిన ప్రతిక్రమణ ఆక్రమిత దేశాలను మళ్లీ పట్టుకొనవలెనే కృతనిశ్చయం తమకు తమ మిత్రదేశాలకు యుండబట్టి అట్టిమార్పులు ఎన్నటికీ శాశ్వతం కావలనని బ్రిటిషు విదేశాంగ మంత్రి ఈడెను గారి వాక్కు కామన్సుసభలో చెప్పిరి. ఈ మార్పుల విషయమై వేయబడిన ప్రశ్నకు ప్రత్యుత్తరముగా పై రీతిని ఈడెను గారు తెలిపిరి.

దేశభాషా పత్రికలసభ

కాకితం సప్లైగూర్చి తీర్మానం

బొంబాయి, జూలై 14:—

భారతీయ దేశభాషాపత్రికాధిపతుల సంఘమునుయొక్క సాధారణ సర్వసభ్య సమావేశం బొంబాయిలో జన్మభూమి కార్యాలయమందు నేడు జరిగెను. సంఘాధ్యక్షులను అమృతలాలు డి. సేటుగారు సభాధ్యక్షత వహించిరి. సభలో యీ క్రింది తీర్మానములు ఏకగ్రీవంగా ఆమోదింపబడెను.

తీర్మానములు

దేశభాషాపత్రికలకు దేశంలో నిల్వవున్న కాగితం సరకులోనుంచి మాసవారీగా గవర్నమెంటువారు రేషనుపద్ధతిగా కాగితమును సప్లయిచేయుటకు గవర్నమెంటువారు పూనుకొన్నందుకై యీ సభవారు గవర్నమెంటుకు తమ కృతజ్ఞత నెరింగించుచున్నారు. కాని ప్రభుత్వమువారు చేసెడి వాగ్దానముల ప్రకారంగా కాగితం సప్లయిచేయుటకు ఎక్కువ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయవలెను. అందుకొరకై గవర్నమెంటువారు యీ క్రింది పద్ధతులను అవలంబించవలెను.

(1) పత్రికలు తమకు కావలసిన కాగితమును ఎక్కడ కొనుక్కోవలెనో ప్రతి మాసం మొదటివారంలో గవర్నమెంటు తెలియజేయాలి.

2. అనేక అనివార్యమైన కారణముల వల్ల ఒక మాసములో ఏ పత్రికాధిపతియైను తాను కొనుక్కోవలసిన కాగితమును లేదను లేదు ప్రకారము కొనుక్కోవ జేరుయేదల, ఆ మాసమునకు అతనికి అనుమతింపబడిన కాగితం పరిమితి అంతటితో రద్దుకాకుండా అమలులోనే ఉండాలి.

3. మత 6 మాసాలలోను దేశములో పత్రికలకు వినియోగపడే కాగితాల సరకు తగ్గిపోయింది. ఈ సరకులోపమును భర్తీ చేయుటకు గవర్నమెంటు వారేమి చర్యలు జరుపదలచియున్నారో బోధపడుటలేదు.

పత్రికాధిపతులు కాగితాలను పరస్పరగా విదేశంనుండి దిగుమతి చేసికొనుటకై పనుమతి లైసెన్సులను పత్రికాధిపతులకు ఇవ్వవలెను. విదేశాలనుండి రావలసిన సరకులలో పత్రికాల కాగితాలకు అగ్రస్థానమును ప్రాధాన్యమును కలుగజేయవలెను.

వాటికే నావలలో ముందుగా ఎక్కించుటకు ఏర్పాట్లు చేయవలెను.

ఒక పత్రికాధిపతిపద్ద ఎక్కువ కాగితం నిల్వఉంటే అట్టివానివద్దనుండి మరొక పత్రికాధిపతి కాగితమును అర్వు తీసికొనుటకు గవర్నమెంటువారు అవకాశములను కల్పించవలెను. కాగితంకొరకు ఆర్డరుయిచ్చి సరకు కొరకై ఎదురుచూస్తున్న పత్రికాధిపతి అర్వుగా కాగితమును మరొక పత్రికాధిపతి వద్ద తీసికొనుటకు వీలుండవలెను.

జూలైమాసానికి పత్రికాధిపతులకు కాగితాలను తెచ్చుకొనుటకు అవసరమైన ఆర్డరులను గవర్నమెంటువారు వెంటనే జారీచేయవలెను. ఆర్డర్లు త్వరగా రాకపోతే, సరకు లభించక చాలా చిక్కులు కల్గును.

దుష్ఫలములైన ప్రకటనలు

పత్రికలలో ఆక్షేపణీయములైన ప్రకటనలు ముద్రింపబడుచున్నవని లేడీవిద్యాగౌరీగారును ఇతర మహిళాప్రముఖులును చిన్నవించుచున్నారు. అటువంటి ప్రకటనలు పత్రికలలో వెల్లడింపబడకుండా పత్రికాధిపతులు శ్రద్ధ వహించవలెను.

కొన్నిపత్రికలకు కాగితాల సప్లయి శాంక్షనుకాలేదు. అట్టిపత్రికలకు గవర్నమెంటువారు కాగితాల పరిమితిని నిర్ణయించి మంజూరుచేయవలెనని కోరుచున్నారు. ఈ సభాధ్యక్షుడు అట్టి పత్రికలవిషయమై ఇండియా గవర్నమెంటుకు నివేదించవలెను.

కాంగ్రెసునాయకుల విడుదల

ఇండియన్ కన్సిలియేషన్ గ్రూపు ప్రయత్నము

లండన్, జూలై 14:—

పండిత జవహర్లాల్ నెహ్రూలు సోదరి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ పతి ఇండియన్ కన్సిలియేషన్ గ్రూపువారికి స్నేహపురస్సరముగ సందేశమంపెను.

గాంధిగారిని, ఇతర కాంగ్రెస్ నాయకులను విడుదల చేయవలెననియు రాజకీయ ప్రతిష్టంభనమును అంతమొందించుటకు గాను కాంగ్రెసులో రాయబారములు జరుపవలెననియు కోరుటకు ఇండియన్ కన్సిలియేషను గ్రూపు కార్యదర్శి అజాతా హారిసన్ కన్య నూతన రాజప్రతినిధిగా నియమింపబడిన వావెలు ప్రభువును త్వరలో కలిసికొనవున్నది.

సదరు గ్రూపువారును, క్వాకర్ సంస్థయు 12 సంవత్సరములనుండి శాంతి స్వాతంత్ర్యమునకై పాటుపడుచున్నవి. ప్ర. వి.

రాజప్రతినిధి ఉపన్యాసము

ఢిల్లీ, జూలై 15:—

1943 అగస్టునెల రెండవ తేదీని ఢిల్లీలో భారత అసెంబ్లీ, భారత కౌన్సిలు యీ రెండు సంఘాల సభ్యులతోను కూడిన సభలో రాజప్రతినిధి ఉపన్యసిస్తాడని తెలిసింది.

భారతదేశ యుద్ధవ్యయం

రోజుకు 21 లక్షలు పెరిగినది

నోట్లచెలామణి పెరుగుటకు ముఖ్యకారణము

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, జూలై 14:—

1942 సం॥ ఏప్రిల్ మాసములో 9 కోట్ల 17 లక్షలుగానుండిన యుద్ధఖర్చు 1943 సం॥ ఏప్రిల్ లో 16 కోట్ల 55 లక్షలైనది. అనగా దినమునకు 21 లక్షల చొప్పున పెరిగినదన్నమాట. ఇందు విమయమై అనధికారులు ఈ క్రిందివిధముగా చెప్పుచున్నారు: —

"1942 సం॥లో భారతదేశమునకు శత్రువులనుండి నిజముగా భయమేర్పడియుండెను. 1942 సం॥లో ఈ భయము తొలగిపోయినదనియే చెప్పవచ్చును. అందుకుగాక, ఇండో-బ్రిటిష్ ఆర్థిక ఒడంబడికనుసరించి భారతదేశము సరిహద్దుల రక్షణకు ఖర్చుమాత్రమే భరింపవలసియున్నది; గాని ఖండాంతరములయందు పోరాడుచున్న కులఖర్చు భరింపవసరములేదు. ఇదివరకు రోజుకు 51 లక్షల రూపాయలు సైన్యముపై వ్యయమగుచున్నది. నోట్లచెలామణి విపరీతమగుటకిది ఒక ముఖ్యకారణమైయున్నది. సివిల్ ఖర్చును, దేశరక్షణకనుచున్న ఖర్చును పరిశీలించుటకొక సంస్థయుండవలెనని యుద్ధప్రారంభం కాగానే కేంద్ర ఎసెంబ్లీయందలి పరిశీలక సభ్యులు కోరియుండిరి. కాని వివిధ శాఖలవారు యెక్కువ ఖర్చుచేయకుండ చూచుటకు తగిన యేర్పాట్లు చేయకపోవుటయు ఈ సూచనను ఆర్థికశాఖ సభ్యుడు నిరాకరించి యుండెనను యుద్ధములో జయింపవలెనను ఘోరయుద్ధశాఖ స్వేచ్ఛగా, నిరాటంకముగా వ్యయము చేయుచున్నదను విమయము అభవ పూర్వకముగా తెలియవచ్చినది. జనకోటి రూపాయలు వ్యయముచేసి జాబాదులో తాత్కాలిక నగరము నొకదాన నిర్మించుచూనున్న యిందుకు నిదర్శనమగుచున్నది. నోట్ల చెలామణి పెరుగుటకు కారణమైనిర్వ్యయము మొంతవరకు కారణమగునో విమయము పరిశీలింపబడుచున్నదని తెలియుచున్నది. కేంద్రశాసనసభలో గూడ యిందు విమయమై ప్రస్తావన జరుగవచ్చును.

శ్రీ ఆణేగారు

సింహళములో నూతన భారతదేశ ప్రతినిధిగా నియమింపబడిన ఆణేగారు జూలై 17 తేదీన యిచ్చటికి వచ్చి రెండు రోజులపాటు రాజప్రతినిధి అతిథిగా నుండును.

ఇండియా ప్రభుత్వ కార్యదర్శి జీతము

హెచ్చింపవలెనని సలహా

న్యూఢిల్లీ, జూలై 14:—

ఇండియా ప్రభుత్వ కార్యదర్శి జీతమును రూ. 8,500 నుండి 4 వేలకు హెచ్చింపవలెనని ఇండియా ప్రభుత్వంవారు ఇండియా మంత్రి సలహా నిచ్చినట్లు తెలియుచున్నది. ఇదివలనే ఇండియామంత్రి రాష్ట్రీయ గవర్నర్ల అలవెన్సులను పెంచియుండెను. కార్యదర్శుల జీతములు మొదట నెలకు వాణ్జావేలుగానే నిర్ణయింపబడియుండెను. కాని కార్యకర్త సభ్యుల జీతములను 7 వేల నుండి 6,000 కు తగ్గించిన తరువాత కార్యదర్శుల జీతమును 4 వేల నుండి 3,500 కు తగ్గించుటను నిశ్చయింపబడెను.

పన్నులు, ఇంటిఅద్దె మున్నగునవి పోను కార్యకర్త సభ్యులకు నెలకు 2,400, కార్యదర్శులకు 2,100 మాత్రమే మిగులును. ఇట్టి కార్యదర్శులు 18 నుండి కలరు. వెల్రబీ హోబా జీతము అనుభవించువారు యింకా చాలా మంది కలరు. (స్వ. వి.)

బ్రిటనులో భారతీయ నాయకుల ప్రచారం

ఎనిమిదినెలలు సంచారం

ఢిల్లీ, జూలై 14:—

ఇండియాలో ప్రభుత్వోద్యోగులుగా నుండినట్టి ఎనిమిదిమంది భారతీయ నాయకులు త్వరలోనే బ్రిటను దేశానికి వెళతారు. ఇండియాలో జరుగుతున్న యుద్ధ కార్యాలకు సంబంధించిన వేరు వేరు యేర్పాటులను గురించి వీరు బ్రిటనులోని ప్రజలకు తెలియజేసేనిమిత్తం ఆ దేశంలో 8 నెలలు సంచారం చేస్తారు. వీరిలో వక్కొక్కరు వక్కొక్కశాఖకు సంబంధించిన పనిని సమగ్రంగా తెలుసుకొన్నవారుగానే వున్నారు. ప్రజలను సేనలో చేర్చుటను, పరిశ్రమల అభివృద్ధి, కార్మికసంఘాలవారు చేస్తున్నపని, యుద్ధవార్తల ప్రచారం మొదలైన శాఖలలో వక్కొక శాఖనుగురించి వక్కొక నాయకుడు ప్రచారం చేస్తాడు. ఇండియా దొరతనంవారు యీ 8 మంది పేర్లను త్వరలోనే ప్రకటిస్తారని తెలిసింది.

నైరృతి వసూళ్లు:

గొప్ప నౌకాయుద్ధానికి సూచనలు

మూండాకు అమెరికనుల సామీప్యము

వాషింగ్టను, జూలై 14:—

కొలంబంగరాకును న్యూజార్జియాకును మధ్యనున్న కులూసముద్రజాలములో జూలై 4 వ తేదీ ఒకమారు, మొన్న సోమవారం ఒకమారు, అమెరికను జపాను యుద్ధనావలు తలపడుటబట్టియు విమానపోరాటములు తరుచుటబట్టియు వుభయ నౌకాదళములు మధ్య బ్రహ్మాండమగు యుద్ధము త్వరలో సంప్రాప్తముకానున్నదనిప్రముఖులు తెలుచుచున్నారు. జపాను వార్తాసంఘముమూడా ఇట్లే తెలిపినది. ఆనౌకాయుద్ధ ఫలితంగా అచ్చటి సముద్రభాగముపై ఆధిపత్యమెవరిదో తేలిపోవును. సోమవారం నాడు జపానువారి బిఒక్రూయిజరు, రెండు డిస్ట్రాయర్లు మునుకపెట్టినవి. మరి నాలుగు డిస్ట్రాయర్లు పాడైనవి. న్యూజార్జియాలో మూండాలోని తమ సేనకు సప్లయిలు సైనికసహాయము అందజేయుటకు పాటుపడుచుండగా జపాను యుద్ధనావల కీగతి పట్టెనని మిత్రమండలి ప్రకటన ద్వారా బహిర్గతమైనది.

మూండా వంకకు అమెరికను సేన

కృతు ప్రతిఘటన మంత కంతకు హెచ్చుచున్నదు, అమెరికనులు న్యూజార్జియాలో మూండా వంకకు ముందుకు సాగిపోవుచునే యున్నారు. వీరికి విమానము లన్నివిధముల సహాయపడెను. దారిలో బారులు తీరియున్న శత్రుసైనికులను సంహరించెను.

కీ॥ శే॥ ఎం. టి. రాజనుగారు

మదరాసు, జూలై 15:—

పేరుపిక్చర్సు మేనేజింగు డైరక్టరుఅయిన ఎం. టి. రాజనుగారు నిన్నరాత్రి 8 గం॥ కొండితోపులో స్వగృహమున మరణించిరని తెలుపుట కెంతయు విచారముగుచున్నది. వీరు మదరాసులో పెక్కు సినీమా కంపెనీలతో సంబంధంగల్గి ఫిల్ము పరిశ్రమాభివృద్ధికి నిక్కిలి తోడ్పడిరి. చాకలిపేటలో నేడు సాయంకాలం అంత్యక్రియలు జరిగినవి.

శ్రీ కల్లూరి సుబ్బారావుగారు

శ్రీ కల్లూరు సుబ్బారావు, ఎం. ఎల్. ఎ. గారు పెరోలుపై యీనెల 19 నుండి యింకో ఆరువారములు విడుదలై యుండుటకు ప్రభుత్వంవారనుమతించిరి.

మదరాసు ప్రధాన న్యాయమూర్తి

మదరాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగ నున్న సర్ లయనలు లీచిగారి ఉద్యోగకాల పరిమితిని 1944 ఫిబ్రవరి 3 నుండి యింకో ఏడాది వరకు ఇండియా మంత్రిగారు పెంచినట్లు తెలియుచున్నది.

లోయంబత్తూరు క్షురకవృత్తి కళాశాలప్రిన్సిపాలు పనికి కాలమంతా వినియోగించే శిక్షణని ప్రభుత్వముగారు నియమించిరి.

వ్యవసాయశాఖయందు డిప్టీ డైరెక్టరు గ్రాడ్డ ఉద్యోగమును ప్రభుత్వముగారు శాంక్షను చేసిరి.

ఉచితము

నెలకు రు 750 లు గణించుకొనండి

అందులోను, కాంతి, కళలలోను అసలు బంగారంవలె నుండు మాస్టర్లింగ్ న్యూ గోల్డు ఆభరణాలు అమ్ముచు ప్రతినెల మీరు చాలా డబ్బు సంపాదించు కొనగలరు.

ఒక మెడగొలుసు, ఒకజత గుండీలు, ఒకజత చెవిపోగులు, ఒకజత గాజులు, ఒక బొంబాయి ఫ్యాషన్ ఉంగరము గల శాంపిలు సెట్టు శాంపిలుగా పంపబడును. 1 (2-109)

ఏజన్సీవరతులు క్యాటలాగు ఉచితము.

STERLING NEW GOLD CO.,
(A. P. M.) P. B. 262 Lahore.

సంతాన నిరోధం 'సంపరి-సభ' శాశ్వతనిరోధానికి రు 4/4. తాత్కాలికం రు 1/8.

ఋతు స్రావం, సుఖప్రసవం—'సంతతి-లేదని' యంతకాలం నుండైనను, ఏ కారణంవల్ల నైనా నిలిచిపోయిన ఋతుస్రావాన్ని 24 గంటలలో చేయగలదు. రు. 2/12, చికిత్సకూడా చేయబడును. వి. పి. అ. 12 అధికం.

సత్ఫల 'మదన విలాస రవ్యకో' కోల్పోయిన లలను, జ్ఞాపకశక్తిని, తిరిగి చేకూర్చి క్రొత్త కళ్లను పట్టించును. రు. 2/8, వి. పి. అ. 12 అధికం.

Kaviraj, M. KAVYATIRTHA (A. P.)
70, Cornwallis St., Calcutta.
స్టాకిస్టులు: మల్లవ అండ్ మల్లర్ 1/157 గ్రాండ్ వీధి, మద్రాసు.

శతలకు రామబాణం

ఘనసారవందిని

జలుబు, తలనొప్పి, పనిమి మొదలగు అంటు రోగములకు, స్త్రీల రుతుసంబంధములకు, మాత్రవ్యాధులకు వజ్రాయుధము.
సీసా 1-కి రు. 1-8-0. అనుపానమునకు చందిని అత్తరు సీసా అ. రు/- వి. పి. అ. 7.
పి. శి. ఏ. అండు కంపెనీ,
ఆయుర్వేదసమాజం పెరిదేపి, నెల్లూరుజిల్లా.

ఉచితము

నెలకు రూ. 775/-లు గణించుకోండి

నెలకు రూ. 775/-లు గణించుకోవాలని కుతూహలం వుంటే, మా రియల్ ఫ్రెంచిగోల్డు ఏజన్సీని సంపాదించుకొనండి. 6 తులాల ఫ్రెంచిగోల్డు ఒకజత ఫాన్సీగా జులు, ఒకజత నెవిపోగులు, కొత్తమోస్తరు ఉంగరాలు రెండు శాంపిలుగా పంపబడును. ఉచితం:—అవరణాలు, ఏజన్సీపరతులు గల బ్యాటలాగ ఉచితం. నేడే వ్రాసుకొనండి. A(2-85)

THE ALLIED TRADERS,
(A. P.) P.B. 261, Lahore.

నిక్సాల్

డాక్టర్లు ఆమోదించిన టానిక్కు

స్త్రీ, పురుషులను ఆరోగ్యంగాను, బలంగాను వృద్ధిచుతుంది.

ఇది బలహీనత, నపుంసకత్వములను పోగొట్టి సంసార సౌఖ్యము నొసంగును. ఎంతమాత్రము హానిచేయదు. అన్ని ఋతువులలోను సేవించవచ్చును. యితర సామాన్య బలవర్ధక ఔషధాలకు వలె జీర్ణకోశాన్ని పాడుచేయదు. సాధారణంగా మూడుబాటిలాలలో అద్భుత సత్ఫలాలు నిచ్చును. మీరేమూడండి. పెద్దసైజు రు. 8/- చిన్నసైజు రు. 3/4/- పురుషుల మందు పెండి పూత, స్త్రీలమందు బంగారుపూత పూయబడినది. సోల్ ఏజెంట్లు:

NASH & ELLIS,
(3) Prospect Chambers annexe
Fort, Bombay.

కార్బోలో

బాల సంరక్షణి



చిన్నపిల్లలు కలుగు మలబద్ధకము, ఉబ్బరము, పురుగులు, జ్వరము, వగైరాలు, వాటికి ఇదివరకు ఇచ్చిన మందులు, కషాయములు, తీసుకొనుట వలన ఉపయోగము లేదని బాధపడుచున్నారా? అట్టి బాధలకు ఖరీదు రూ. 1-4-0 పుస్తకము ఉచితము

కార్బోలో—ఈ పర్యాయ జెండర్ ఆర్ బ్యూటీ పోటీలు, పేటెంటు, సర్టిఫికేటు, మెడల్ కలిగి ఉన్నదానికి అందు సరిపడి, మన్నికగల ఆకర్షణీయమైన అన్ని మార్పులు చేయబడును

కార్బోలో



కారణం:
రకానికి, రుచికి, సువాసనకు, అధిక ద్రవానికి, యివి అసమానములు.

మిగత వివరములకు మెయిల్ ఆర్డరులకు దిగువ అడ్రసుకు వ్రాయుడు.

వరసూన్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ
హెడ్డాఫీసు, సేలం.

WNK.14.TG

లివరైజ్

పిత్త సంబంధపు బలహీనతకు

ఆంధ్రదేశ వార్తలు

నెల్లూరు

జూలై 12:— నిన్న సాయంకాలము నెల్లూరు పురమున వారి విజయేశు సంఘమువారి వార్షికోత్సవము శ్రీ ముంగమూరు వెంకటసుబ్బరావు గారి గృహమున జరిగినది. అల్పాహార విందు జరిగినది. (స్వ. వి)

కదిరి

ధర్మవరం, జూలై 12:— ఇటీవల క్రొత్తగా స్థాపింపబడిన కదిరి హైస్కూలులో ఒక్క మూడవఫారము లోనే 4 సెక్షనులు ఏర్పరుపబడినవి. నాల్గవ ఫారములో మొత్తము 25 మంది ఉర్దూ వ్రాయరట ఎఫ్. టి. ప్రధానోపాధ్యాయులు శేషాద్రి 5-8-48 నుండి విద్యాశాఖ తెలుగుపండితులు డి॥ బోర్డువారు నియమించినారు. (స్వ. వి)

రాజమహేంద్రవరం

జూలై 12:— రాజమహేంద్రవరము:-11 వ తేది ఉదయము పీఠికలింగ హైస్కూలు కమిటీసభ, పాఠశాల ఆవరణలో, స్థానిక గవర్నమెంటు ఆర్టు కాలేజి ప్రిన్సిపాలు గారగు శ్రీ సి. డి. చెట్టిగారి అధ్యక్షతక్రింద జరిగెను. శ్రీ ధార్వాడ రామమోహన్ రావు గారిని వచ్చే సంవత్సరము ప్రాథమిక హైస్కూలు మేనేజరుగా నియమించిరి. (స్వ. వి)

విశాఖపట్నం

జూలై 12:— విశాఖపట్నం క్లబ్బు వార్షికోత్సవము అధ్యక్షులు శ్రీ భూపతి రాజు వెంకటపతిరాజుగారి అధ్యక్షతన నిన్న సాయంత్రం జరిగెను.

1943-44 సంవత్సరమునకు పైక్లబ్బు అధ్యక్షులుగా శ్రీ భూపతిరాజు వెంకటపతి రాజుగారున్ను, కార్యదర్శిగా శ్రీ వర్దాల బాపిరాజు బి. యస్. బి. యల్. గారున్ను ఎన్నుకోబడిరి. అల్పాహారవిందుతో సభ ముగిసెను. (స్వ. వి.)

అనంతపురం

జూలై 11:— రాష్ట్రంలో జాతీయ యుద్ధరంగము డైరెక్టరు కాప్టెన్ హార్వే గారు అనంతపురములో విజయధ్వజ స్థాపనోత్సవము నిన్న సాయంకాలం గావించిరి. జిల్లా ఆర్డనైజేషనుగారైన శ్రీ జి. సోమిరెడ్డి గారును, డివిషనల్ ఆర్డనైజరు శ్రీ యస్. యస్. మూర్తిగారును తీసిన వసతులను ఏర్పరచిరి. సాయంకాలం బహిరంగసభకు అధికారులు అనధికారులు చాలమంది వచ్చియుండిరి. జిల్లాకలెక్టరుగారు సభ కధ్యక్షతవహించిరి. (స్వ. వి.)

నగరి

తిరుత్తని, జూలై 12:— చిత్తూరుజిల్లా పుత్తూరు డివిజనకు జెండిన నగరి గ్రామమందలి గొప్ప రైతులును, కర్తలును నను శ్రీయుతులు ఎ. ముదుగేశ మొదలియారు గారి సహోదరులు శ్రీ రాఘవ మొదలియారు గారి కుమార్తె సౌభాగ్యవతి సులోచనమ్మగారికిని, ఈ గ్రామ జాస్తవ్యులగు శ్రీ తంబ్రం ముదుగప్ప మొదలియారు గారి కుమారుడు చిరంజీవి శ్రీనివాసుగారికిని నిన్నటి దినము నగరిలో వివాహమహోత్సవము వైభవముగ జరుకుబడినది. (స్వ. వి.)

గుంటూరు

జూలై 12:— నిన్న సాయంకాలము శ్రీయుతులు పకాల జాగేశ్వరరావు, కే నాగరత్నంగార్లు గుంటూరునుండి కాకినాడకు బదలీకాబడిన ఆంధ్ర బ్యాంకు యేజంటు శ్రీయుతి చిన్నం బాలకృష్ణమూర్తిగారికి తేనీటి విందొసంగిరి.

గుంటూరు హిందూకళాశాలలో గుంటూరులోని పురప్రముఖులు సంస్కృత విద్వాన్, పండిత వాదవిద్వాన్శాస్త్రులవారికి అభినందన సమ్మానమొసంగిరి. విద్వాన్ అవధాన శిరోమణి మధ్వశ్రీ కాశీ కృష్ణాచార్లుగారు అధ్యక్షత వహించిరి. (స్వ. వి.)

తిరుత్తని

జూలై 12:— తిరుత్తని బోర్డు హైస్కూలులో యీ సంవత్సరము నాలుగు, అయిదు తరగతులలోని, సెక్షనులు తీసివేయుటచే విద్యార్థుల తల్లిదండ్రులకు చాల చిక్కు ఏర్పడినది. ఈ యయిదారియందలి బోర్డు ప్రాథమిక పాఠశాలకు వెళ్లి చదువుటకుగాను ప్రత్యేకవసతులు లేనందున చాలా పంచలవసము బయలుదేరినది. చిత్తూరు జిల్లాబోర్డు అధ్యక్షులవారికి యీ విషయమై నివేదించుచు పై తరగతులకు సెక్షనుల నేర్పరుప వలసినదిగ ప్రార్థించుచున్నారు. విద్యాశాఖ మంత్రివార్తలను, బిల్లు పనములను బరపుటయేగాక, యీరోజు కొందరు పురప్రముఖులు ప్రెసిడెంటు వారితో స్వయముగా విన్నవించుటకు చిత్తూరు వెళ్లియున్నారు. (స్వ. వి.)

వంటల అభివృద్ధి

మదరాసు, జూలై 14:— జిల్లాబోర్డులు మునిసిపాలిటీల ఆధ్వర్యములో సాధారణ పాఠశాలలు, మున్నగు ప్రదేశములందు, పొర్కులందు ఖాళీస్థలములందు కాయగూరలు, ధాన్యము పండించవలెనని యు, బోర్డు ప్రక్కనందు ఖాళీస్థలములు కూడా పంటలు పండించుటకు కౌలుకు యివ్వవచ్చునని యు ప్రభుత్వంవారు ఉత్తరువులు పంపిరి.

కోటిగజాలవడుకునూలు

గాంధి జన్మదినోత్సవానికి వినయాశ్రమము కానుక

వినయాశ్రమం, జూలై 12:— వినయాశ్రమం మేనేజరుగారు ఈ క్రింద ప్రకటన గావించుచున్నారు:—

గత సంవత్సరము గాంధీజయంతి సందర్భమున కోటిగజాల నూలు తయారుచేయు ఈ ఆశ్రమంవారు తలపెట్టిరి. అందుకై పరిసర గ్రామాల సహాయముగూడ అర్థించబడినది. దేశంలో బట్టలు లేరైన ఒడుగుడుకుల వల్ల అనుకొనినంత నూలు కాకపోయినప్పటికి 71, 68, 774 గజాలనూలు తయారైనది. ఈ నూలంతయు గాంధీజికి కానుక. ఈ కృషి నెరవేరుటకై పనిచేసిన ప్రచారకులు 10 మంది. ఈ నూలు అమ్మకంవల్ల వచ్చిన మొత్తం రూ 1106-8-3 లు ఇందులో ఏకమొత్తం రూ 252-0-0 లు పోగా మిగతా నిలవ రూ 854-8-3 అయ్యియున్నది. ఈ మొత్తం గాంధీజి యిష్టానుసారము వినియోగపర్చబడును.

రాబోవు అక్టోబరు 2 తేదీనో త్రివారికి 74 సం॥ నిండి 75 వ సం॥ వచ్చును. అనాటికి 75 రోజులు ముందుగా అనగా యీ జూలై 19 వ తేదీ నుండి ఈ సంవత్సరమున మేము జయంతి జరుపదలచినాము. కోటి గజాలనూలు తయారుచేయు కోర్కెగలదు వాయకపలందరు కౌంటాగార బద్ధులైయున్న ఈ సమయంలో పైబడున్నవారికి లేఖనీ చేయుట మహాసదవకాశము లభించినది. అందరూ ఈ మా ప్రయత్నమునకు సహాయపడ ప్రార్థిస్తున్నాము.

కానూరు స్కీము వెంటనే ప్రారంభించాలి

10 వేల ఎకరములు సాగులోకి వచ్చును

తణుకు, జూలై 12:— తణుకు తాలూకా రైతుసంఘం కార్యదర్శి యస్. ఆనందరావుగారిట్లు వ్రాయుచున్నారు:—

॥ గో॥ జిల్లా తణుకు తాలూకాలో కానూరు స్కీమునిర్మించవలెనని 10 వేల ఎకరములు సాగులోకి వస్తుంది. ఎకరమునకు 20 బస్తాలు చొ॥ 2,00 000 బస్తాలు పండుతుంది. ప్రభుత్వమునకు కూడా ఆదాయము వస్తుందన్నమాట.

దానిద్వారానే కానూరు, ఉసులుమర్రు గ్రామం తాలూకా భూములే 2,600 ఎకరం సాగులోకి వస్తుంది. ఆహారకొరత రోజుల్లో యిటువంటి స్కీమును అమలులో పెట్టక పోవడంచేత ఈ భూమిలో వర్షాధీనపు పైరుగాకు వేస్తున్నాము. యిదివరలో ఇదివర్షాధారా పేసీవారు, అవి వర్షములు బాగా యుంటే పండేవి. లేనిరోజున నష్టం రైతులకు వచ్చేది. యిదే సాగుచేసేయడల ఈ గ్రామాలలోనే 50,000 లు బస్తాలు ధాన్యము పండుతాయి.

యిది గోదావరి వచ్చినట్టెట్టాకు మొదటిగా యున్నది. అది కాకుండా కాకరపర్రు కాలువ ఈ గ్రామము చరిగాచ్చుకుండి ప్రవహించుచున్నదూ కూడా ఈ భూములకు యిరిగేషను సౌకర్యములు లేక యిబ్బందరకు బాధపడుచున్నాము.

ఈ స్కీమును అమలులో పెట్టుట 3, 4 సం॥ క్రితం ప్రభుత్వము ప్లానులు వగైరా తీసింది. గాని యింతవరకూ అమలులో పెట్టలేదు. ఈ స్కీమును వెంటనే ప్రారంభించవలసినదిగా — గ్రామ రైతులు యిదివరలో పిటీషనులు పెట్టుకొనియున్నారు. తిరుగా రైతులు పిటీషనులు పెట్టుచున్నారే గాని ప్రభుత్వం మాత్రం యింకా అమలులో పెట్టలేదు.

సహకారపట్టం సవరణ

మదరాసు, జూలై 15:— ఒరిస్సాలో నున్న సహకార సంస్థల సభ్యులు చున్నరాష్ట్రంలో నివాసమున్నవారివద్ద బాకీలు, వసూలుచేయుటకు 1932 మదరాసు సహకార చట్టమునందు అవకాశంలేదు. కావున ఒరిస్సాలో రిజిస్టరయిన సహకారసంఘములు ఈ రాష్ట్రము నందే రిజిస్టరయినవిగా నెంచి, సభ్యులద్వారా 2-5-7 ఎ. బి. సెక్షనుల ప్రకారం బాకీలు వసూలు చేయుటకు అధికార మిచ్చుచు 57 (సి)1ఆను సెక్షను క్రొత్తగ ప్రభుత్వంవారు చేర్చదలచిరి. దీనికి ఆక్షేపణలుంటే ఆగస్టు 21 తేదీలోగా మదరాసు ప్రభుత్వ అభివృద్ధి శాఖ కార్యదర్శికి తెలియజేసుకోవలెను.

నూలు కంట్రోలు

బొంబాయిలోని టెక్స్టైలు కమిషనరు ప్రకటన (నెం. 5) ప్రకారం వస్త్రవ్యాపారస్థులు తమదగ్గరనున్నవి లెక్కలు చేసి జనవరి ఆరవదినమునకు గా॥ 8॥ పంపుకోవాలని మదరాసు గవర్నమెంటువారు ఉత్తరువు చేసిరి. మదరాసు, చీరాల, రాజమండ్రి, అనంతపురం, కోయంబత్తూరు, మధురలందు అర్డరు డివిజనలు కమిషనర్లున్నారు.

గుంటూరు, నెల్లూరు, చిత్తూరు జిల్లాల వారు చీరాలకు, ఉభయగోదావరి, కృష్ణ, విశాఖపట్నములవారు రాజమండ్రికి, దక్షిణమందలివారు అనంతపురానికి పంపవలెను.

మదరాసునకు నెల్లూరు బియ్యం

సప్లయి చిక్కులగూర్చి బి. రామచంద్రారెడ్డిగారి ఉపన్యాసం

మదరాసు, జూలై 15:— పళ్ళయిప్పకాలేజి ఎకనమిక్సు సంఘ ప్రారంభోపన్యాసము నొసంగుచు నిన్న సాయంకాలం బి. రామచంద్రారెడ్డిగారు నెల్లూరుజిల్లానుండి బియ్యం మదరాసునకు వచ్చుటకు గల యిక్కట్టులను వివరించిరి. రాకాకి వసుపరించి, సరఫరా స్థితిగాట్టుల సరి చూచుకొని, సాధక బాధకాలన్ని పూర్తిగ ఆలోచించినగాని ఆహారసమస్య సంతృప్తికరంగా పరిష్కరింప బడజేరదనిరి.

ఆహార పంటల సభివృద్ధిచేయుటకు ప్రభుత్వమువారి విధానము ఎక్కువ తోడ్పడలేదు. నీటిపారుదల సౌకర్యాలు ఎక్కువ చేయలేదు. రైల్వేలకు ఖర్చు పెట్టినట్లు నీటి సౌకర్యాలకు గూడ ఎక్కువ ఖర్చు చేయాలి.

మదరాసునకు, చిత్తూరు, కడప జిల్లాలకు తగినంత పంట నెల్లూరు జిల్లాలో నందనుకొనుట పొరబాటు. నెల్లూరు ధాన్యపు వర్తకులు కొంచెము ధర పెంచమని కోరిరి. మదరాసునకు రేవానాసౌకర్యాలు ఎక్కువ చేయమని కోరిరి. ప్రభుత్వమువా రంగీకరించలేదు. మదరాసులోని టోకు వ్యాపారస్థులకు మాత్రమే సప్లయి చేయుట నెల్లూరు వర్తకుల యిష్టము కాదు. తమలో కొందరికైన మదరాసు రానిచ్చినచో, ప్రజలకు తామే విక్రయించి యిక్కట్టుబాపతోడ్పడెద మనిరి. అందుకను అధికారు లంగీకరించలేదు. ప్రస్తుతం కాల్వమీదుగ సరకు వస్తున్నది. క్రోవలూటీ బరును ననుభవించు. అందుచే నెల్లూరు వర్తకులు సరకు పంప తెగింపకున్నారు. నెల్లూరు మదరాసులకు రవానా సదుపాయాలు ఎక్కువచేయండి నగరంలో బియ్యం చిక్కు తొలగనేరదనిరి.

అధ్యక్షత వహించిన కె. పి. విశ్వనాథయ్యరుగారు, ప్రభుత్వంవారు అమెరికా ఇంగ్లాండు ప్రభుత్వములవలె ఉత్పత్తి ఎక్కువచేయుటకు రు. 5 కోట్లయిన ఖర్చు చేయవలె ననిరి.

డా॥ బి. ఎ. నారాయణస్వామినాయుడుగారు ఉపన్యాసకులకు, అధ్యక్షులకు వందనము లర్పించుచు, యీ కాలేజీలో బి. ఎ. ఎల్. సెక్షను తెరచుటకు బి. రామచంద్రారెడ్డిగారు రూ. 1,000 చందా యిచ్చిరని ప్రకటించిరి.

'సన్‌డే అబ్జర్వరు' పరువునష్టం కేసు

దివెన్సు వాదనలు

మదరాసు, జూలై 15:— శ్రీ సి. రాజగోపాలాచారిగారు మాన నష్టానికి గాను సండే అబ్జర్వరు పత్రికాసంపాదకుడు శ్రీ పి. బాలసుబ్రహ్మణ్యం గారి మీదను ప్రింటరు బకీరు హుసేను గారిమీదను దెల్పిన కేసులో నిన్నటిరోజున ప్రధాన మేజిస్ట్రేటు ఈ జి. వెంకటేశ్వరన్ గారు మెయిరుట 1 వ ముద్దాయి స్వయము గన రెండో ముద్దాయి తన న్యాయవాది నూలు మునను తమ వాదనలను దెలుపుకొనిరి.

శ్రీ పి. బాలసుబ్రహ్మణ్యం తన వాదనలో శ్రీ సి. రాజగోపాలాచారికి హేయమైన ఉద్దేశ్యాలు ఆరోపించుటగాని విశ్వాసకవర్తనలతో ఆతనికి సంబంధం కలుగుటగాని తన ఉద్దేశ్యంకాదనిరి. వారు కాంగ్రెసు వెలుపలగా నుండియే ఆ సంస్థకు సహాయపడే ఉద్దేశ్యంతో కాంగ్రెసును పిడిరని తాను తెలిపిన విషయ శ్రీరాజగోపాలాచారియార్ వ్రాతలవల్లను ఉపన్యాసాలవల్లను తన కేర్పడిన అభిప్రాయమే గాని అలాగే జరిగెనని నిర్ధారణగా తాను తెలుపలేదనిరి.

బకీరు హుసేనుగారు కేవలం ముద్రాపకులై యున్నారు. ఇది వారు నిత్యకృత్యే వ్యవహారాలలో చేసినపని యనుటవల్ల వారి ప్రమేయ మీవ్యవహారంలో అల్పమైనదై యున్నది. ఈ ప్రచురింపబడిన విషయములు ఆక్షేపణకరమని అతనికి తెలియనని నిర్ధారణగా రుజువుకొనుతవరకు అట్టిప్రచురణ విషయమున ఆతని బాధ్యతలేదనియే ఎంచవలెననియు ముద్రించబడిన వ్యాసము నందుమాడా సూనహానికరమగు విషయము లేదనియు, ఆతని న్యాయవాది శ్రీ వి. కే. సిక్కగారు వాదించిరి. ఫిర్యాదితరపున వాదనలు యీదినం జరుగును.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూలై 15 — 1.0 సం.

సవరను 1-కి	(బోకు ధర)	56 8-0	
సవరను 1-కి	(చిల్లర ధర)	56-12-0	
పెట్లా బంగారు	(తులం)	79.0-0	
గోట్టు నూసా	తులము 1-కి	78-4-0	
నీమవెండి	తులము 100-కి	(కెజి)	119-4-0
వెండి	తులం 1-కి		1-3-3

సర్ సుల్తాను అహమదు ప్రసంగం

(1-వ పేజి తరువాయి)

నము లేదు. ప్రచారపద్ధతులు కంటికగోచరమగుటచే ప్రచారమే లేదని ఎందరాదు. మే మసలంప్రచారమే చేయుటలేదని కొందరనుచుందురు. అనగా మా ప్రచార పద్ధతులు ఫలితము పరోక్షమైన దన్నమాట. భారతప్రభుత్వ శాఖలన్నిటిలో తనకు ప్రచారమును కోరనిదొక్క ప్రచారశాఖయే! ఈ శాఖ స్థాపించక పూర్వమే ప్రచారము ఖర్చులేక ఆడంబరములేక జరుగుచుండెను. శత్రుప్రచారమును ఖండించుటలో ఇండియా ఇతర దేశములకు మార్గదర్శకముగూడా అయినది. ఇందు మనపద్ధతులకే కొన్నిటిని వాషింగ్టన్ వారనుసరించిరి. వేర్వేరు వస్తువులనద్ద వేర్వేరువిధముల విషయము విరక్తరూపమున ప్రదర్శించుట శత్రువులకలే మనకు అభిమతముగాదు. సత్యమునమరుగుపరచడము, గత యుద్ధమునందు బ్రిటిషు ప్రచారకులెంతో నిజాయితీగ మెలగినది జర్మనులే అంగీకరించిరి.

నివేదములు

యుద్ధకాలమున ఏజేశమువగాని ఎట్టి నివేదము అందునో అంతకుమించి ఇచ్చుట శేవు. పత్రికల చదువనిచ్రముల సౌకర్యముల హక్కుల రక్షించుటయె మా పని. ఇందుకు కారణము సత్యనిరతియందు మాకు గల ఆక్షి మాత్రమే. అందులకేగదా మనము పోరాడుచున్నది. సత్యమెంత సహ్యము గాకపోయినను అదే మాలక్ష్యము. ఓటమివచ్చినపుడు ఈ కార్యనిర్వహణాకష్టము విజయము. వచ్చినపుడు సులభము అన్నమాట నిజము. ఈ యుద్ధములో గెలవటమే మా ప్రధానలక్ష్యము. అంతకు సందేహము లేదు.

పత్రికల బాధ్యత

మిత్రవిజయము అగత్యమను విషయము ఇంగితము. ఇందుకే మీరుపోరాడుము నమ్మకించుచున్నాను. మా క్వెట్టా చతుర్విధ స్వాతంత్ర్యముల ప్రాముఖ్యతను గమనించుటనే పీటిపల్ల ప్రయోజనములేనిమాట తప్పదు. అయినప్పటికి నిష్కాపటముగ స్వాతంత్ర్యమ మనకు గావలెను. ఉద్రేకమును, అవసరమును అనుసంధానించుట ఇందుకు అవసరము. ఇందు మనవిధిని సరిగా నిర్వర్తించనిచో భావితరముల వారి చేగూడా నిందింపబడుదురు.

విధిధర్మము

నేనేకూడా ఆకాశమార్గమున సంచరించుచుండినను కొనజనరు. యుద్ధకాలమునగూడా స్వేచ్ఛగా పత్రికలు వ్రాయుటకిని యుండుట నాకునూ ఇష్టమేగాని స్వేచ్ఛయున్నచోటనే బాధ్యతయుండును. మీరు మీ సౌకర్యముల కోరినపుడు మీ బాధ్యతలు గూడా నిర్వహించవలదా? ఈ విషయములు చాలా స్నేహపూర్వకముగనే జరుపుచుండెను. మనకుముందు చాలా కష్టపరిస్థితులున్నవి. అట్టిటికి పొదలమను మన భాగ్యతలు పెండుగాగలదు. ఓర్పు ఆత్మవిశ్వాసము అవసరము.

ఆహారసమస్యను మేముపరిగా పరిష్కరించలేక పోతిమనుట నిజము. ఏజేశము గాని ప్రతిమనిషికి కడుపునిండ సరపమైన ధరకు లభింపజేయలేదు. బ్లాక్‌మార్కెట్టు లాభాపేక్షులు హెచ్చుధరలు పున్నంతవర కిది అసాధ్యము. ఇతర దేశములలో ఇట్టిపరిస్థితులు పరియనుటకు ప్రజలు పత్రికలు తోడ్పడిరి. అటులనే మీరుగూడా తోడ్పడవలెను. కష్టకాలమున పత్రికల ప్రజలకురక్ష. వారి అభిమానము దూరగానకు ఇంతకన్న మంచితరుణము మీకొకటి దొరకదు.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, జూలై 15:— (581 పా॥ బా॥ 1-కి ఎక్సు కోస్టాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషిక్‌పప్పు ఆఫీసురకం		
,, ,, ,,	84-0-0	85-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-కి		
కెక్కురకం		స్టాకులేదు
ఎక్సుపెల్లర్	155-0-0	156-0-0
కొబ్బరినూనె 38 పౌనులు గల డబ్బా 1-కి		16-12-9
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు		
పర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు గలది 1-వ రకం	210-0-0	214-0-0

పత్తి

కొన్నూరు	43-15-3	46-5-9

ధాన్యపు ధరలు

కంబిపప్పు (అగ్రా) 196		స్టాకులేదు
పంజాబు సెనగలు 205	37-8-9	38-0-9
,, సెనగపప్పు 205	41-0-9	41-8-9
హిందుస్తాన్ సెనగలు 205		స్టాకులేదు
,, సెనగపప్పు 205		,,
పశాణి (205 పౌ॥)		30-8-9
కందులు (200 పౌ)	30-8-9	31-0-9
ఉద్దులు (225 పౌ)	31-8-9	32-0-9

చావుకు సిద్ధమైనవానిని రక్షించింది.

"మహాశక్తిదాత"యొక్క అద్భుతశక్తి

కాంగ్రెసుయొక్క సిఫార్సులు

"బాధపీడితులైనవారి కందరికి దీనిని సిఫార్సు చేయవలసినదిగా పాఠకులను కోరుచున్నాను." —కాంగ్రెస్, డెల్హీ.

మరా:—యీక్రింది వ్యాసమునుగురించిగాని లేక జాబిలో ప్రకటించిన యోగ్యతాపత్రములయొక్క సత్యాసత్యములగురించి గాని యెవరికైన సందేహమున్నయెడల వారు మహాజహాన్‌పూరులోని మా ప్రధానకార్యస్థానమునకు వచ్చి అన్నివిషయములలోను సందేహనివృత్తి చేసుకొనవలెను. (పబ్లిషర్)

కొలదికాలముక్రింపట పండిట్ శాకూర్‌దత్ శర్మ వైద్యభూషణునకు, ఫిరోజ్‌పూర్ నవాబుయొక్క మామగారగు ఖలీఫాహాయత్ మొహమ్మద్ ఖాన్‌గారికిని జరిగిన సంభాషణను "దేశ ఉపకారిణి," యిటీవల ప్రకటించింది. ఒక ముసలిగల్లవాడు క్వల్లాతిలోంజలు యందు వసించు మహాత్మ రత్నగిరి తనకు ప్రసాదించిన ఔషధమును మా పొరబాటున ఒకేసారి పుచ్చుకొనెనియు, దానిఫలితంగా అతడు మూడు వివాహములను చేసుకొనెనియు ఖాన్‌గారు శర్మాజీతో చెప్పెనట. కర్మాజీ ఆ మహాత్ముని దర్శించినదరు ఔషధముయొక్క ప్రక్రియను తెల్సుకొనగల్గెను. మేముకూడ యీ ఔషధమును ఆ ప్రక్రియ ప్రకారమే తయారుచేసి, నిరాశజెందిన వేలకొలది వ్యాధిగ్రస్థులకు వాడితిమి.

దానిని వాడినవారు తమకు రెండుదినములలోనే సత్తువ, ఆరోగ్యము చేకూరినదని తెలియజేస్తిరి. ఇంద్రియసమస్యలు, నపుంసకత్వము, బాలిపావులు, ఆకలి లేకపోవుట, ఉబ్బసము, దగ్గు, కంటిపోర, రొమ్ముపడిశము, లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులు, అతిమూత్రము వగైరాలన్నీ, స్త్రీల ల్యుకోరియా వ్యాధికిన్ని రామబాణంవలె పనిచేయును.

పి. ఆర్. జి. యస్. ఏ. ఎం. బి. యస్. యు., సూపరింటెండెంటు, పెరియార్ డాం జాకెబిల్లా (మద్రాసు) మహాశక్తిదాత వాడుటవల్ల సాటిమందులలో తనపగల అపనమ్మకము పోయినదని తెలుపుకొను 12 పౌ॥లు హెచ్చివనియు తెలిపిరి. రంగూన్‌లోని కే. కే దత్తగారికి చిరకాలముగానున్న మూలవ్యాధిపోయెను. భోపాల్, రాబుషు, బొల్మాకండ్, యీ ఔషధము మరణించుచున్న యొకని ప్రాణమును కాపాడెనని తెలిపిరి. బరేలి యందలి ఆర్. యస్. గారికి అతిమూత్రవ్యాధి నిమ్మళించెను. ఆఫ్రికాలోని ఆర్. యస్. నందన్ గారు ప్రపంచమున నీనితో సమానమైన ఔషధము లేదని వ్రాసిచ్చిరి.

పైదారుగాక, కాశ్మీర్ యొక్క గవర్నరు, కే. బి. సి. హెచ్. కుదిమహమ్మద్, రాజాబహదూర్ ఆఫ్ శాలింపూరి స్టేట్, మందలసువారు మహాశక్తిదాతను పేనోశ్యపూగడియుచున్నారు. దాని ప్రక్రియమాత్రముతో ఇండియాగవర్నమెంటువద్ద రిజిస్టరుకాబడియున్నది.

తయారుచేయు విధము:— 20 ఖరీ స్వచ్ఛమైన ఉక్కుపొడి, 1 తు. స్వచ్ఛమైన జిల్లనాళ్ళి, 1½ మామ. భీమసేని కర్పూరము పృథుకుమారి రసంలో కల్పినూరి 5 రోజుల పడికలతో పుటము జయ్యవలెను. దానిని ఒక తులం హరతాళపర్కి, 1½ మామ భీమసేని కర్పూరముతోకల్పి నూరి మరల పైవలెనే పుటము జేయవలెను. మూడవసారి ఒకతులని పద్ధతిచేసిన పాదరసము, 1½ భీమసేని కర్పూరము మామచేర్చి నూరి నాల్గవసారి ఒక తులి స్వచ్ఛమైన గంధకామ్లసారం, 1½ కర్పూర్ భీమసేని మామచేర్చి పుటము జేయవలెను. మరల పైనాల్గువిధములు తిరిగి నాల్గేసిసార్లు చేయవలెను. అనగా నుండును మొత్తము 16 సార్లు పుటము పెట్టవలెను. దానిని ఎండపెట్టి, సరికిసరి "ఇంద్రబాధుం" చేర్చి, ఒక ఇనుప పెనుముమీద కాల్చి, "ఇంద్రబాధుం" మసిని తీసివేసి, మందును మెత్తగానూరి, తిర్వాత ఒకకుండలోపెట్టి భూమిలో లోతుగా పాతిపెట్టి నాల్గుమాసము లుండిన దెనుక తీసి శుద్ధంగ కడిగి, సాయంత్రం కడిగి రాత్రి పొప్పన ఔషధమును రోగమునకు తగిన రీతిగా 10 దినములు సేవింపవలెను. ఇతర వివరములు తెలిసికొనగోరువారు రు 0-1-3 పోస్టు బిళ్లలు పంపుడు. 80 పౌలాదులు (40 రోజులకు) రు 6-14-0 (స్యాకింగు పోస్టేజీతో). వికేతలనుండి తెప్పించుకొనువారు అర్డరుతోపాటు 12 పిల్లింపం మనిగూర్డరు ద్వారాగాని, రిజిష్టర్డ్ ఆర్డరు ద్వారాగాని పంపవలెను

H. O. Shahjahanpur.

Our Agents:—
1. Mr. Raghubir Singh, Sri Guru Nanak Aushadhalaya, Dashasmed Ghat, Benares City.
2. Pt. Nathu Ram Sharma, Maharishi Ayurvedic Karyalaya, Khari Baoli, Delhi.

The Manager,
Shyam Chakra Karyalaya (Regd)
No. 407, Cawnpore (U. P.)

మా ఔషధము పోలిన మాటర నకలు మందులను మోసపోకుడు.

జాబులు యింగ్లీషులో వ్రాయుము.

ఎంపైర్ ఆఫ్ యిండియా

లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.

స్థాపితము: 1897. — హెడ్డాఫీసు: బొంబాయి.

సలభైఆరవ వార్షిక నివేదికలోని కొన్ని ముఖ్యాంశములు:	మొత్తం ఆదాయం రు. 87,97,000 పైగా
	అమలులోనున్న భీమాలు రు. 15,03,89,000 ,,
	ఆస్తులు రు. 5,98,84,000 ,,
	కంపెనీ స్థాపించినది లగాయతు చెల్లించబడిన క్లెయిములు రు. 7,92,00,000 ,,

కావలెను

తక్కువ ప్రీమియం రేట్లకు, పాడియైన నిర్వహణాశక్తి, బలిష్టమైన న్యాయ్యమేమరకు ఖ్యాతిగాంచిన యీకంపెనీ తరఫున జీతము, అలవెన్సులపైన పనిచేయుటకు జిల్లాఆర్డనైజర్లు ప్రాతినిధ్యం వహించి పనిచేయుటకు ఏజెంట్లు, కావలెను.

వివరాలకు హెడ్డాఫీసునకుగాని, లేక యీదిగువ బ్రాంచీలకుగాని వ్రాయవలెను:

19, రామస్వామి వీధి,
త్యాగరాయనగర్, మద్రాసు.

జిల్లా బోర్డు బిల్డింగు, కెంపెగౌడా రోడ్డు, బెంగుళూరు సిటీ. | చౌల్లాన్ రోడ్డు, కాలికట్. | మూసాపేట్ మంజిల్ ఆబిడ్ రోడ్డు, హైదరాబాదు (దక్కన్).

పేజీలు 1168 వస్తుగుణప్రకాశిక వెల 5-0-0

ఆయుర్వేదభూషణ, పిటూరి వామదేవశాస్త్రివిరచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికల పేర్లును, తెలుగునామములు వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గాస్పదౌషధయోగములు వగైరా దివ్యకుమతిలో మనసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దిగ్గర పైబులిషర్సు పేరు తెలుపుచిన చిరునామా మీదే భరించి పుస్తకము పంపుదును. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసిన.

క్షామ నిధికి తోడ్పడండి!

ఐకమత్యంవల్ల ఆంధ్రరాష్ట్రం సిద్ధిస్తుంది

కాకినాడలో సర్. విజయాగారి ఉపన్యాసం

కాకినాడ, జూలై 13:—

సర్ విజయానంద గజపతి, ఆంధ్రమహాసభాధ్యక్షులు నిన్నరాత్రి 9 గంటలకు (తుని పిఠాపురములలో బహిరంగసభలలో ఉపన్యసించి నామర్లకోట మీదుగా) కాకినాడ విచ్చేసిరి. మ్యునిసిపలు చైరుమన్ శ్రీ పైడా వెంకటనారాయణగారియింట్లో బసచేసిరి. అక్కడనే వీరికి పురప్రముఖులు స్వాగతమొసంగిరి.

పిఠాపురం

సర్ విజయానందగారు పిఠాపురంలో పిఠాపురం మహారాజావారి దర్శనము చేసినట్లును, మహారాజావారు రాయలసీమ క్షామ నిధికి విరాళము నిచ్చువిషయమై తమ నిర్ణయము యీరోజున తెలియజేసెదమని చెప్పినట్లును తెలియుచున్నది. పిఠాపురంలో శ్రీ పెండ్యాల రామబ్రహ్మంగారు సర్ విజయగారికి స్వాగతమొసంగిరి. శ్రీ తాళ్ళ మాధవరావు, మైలవరపు కృష్ణమూర్తిగార్లు వసూలుచేసిన మొత్తము రు 232 లు బహిరంగసభలో సర్ విజయాగారి కొసంగిరి. రు 61 లు సభలో వసూలయ్యెను. సత్యకామమిత్రవారిచే ఒక పెట్టె రాట్నము సర్ విజయాగారికి బహుమతిగా నొసంగబడెను. తునిలో రు 1800 వసూలయినట్లు ప్రకటింపబడెను.

పౌరసభ

ఈరోజు ఉదయమున సర్ విజయగారు కాకినాడలో కొంతమంది పెద్దలు ధనికులు అయినవారి యింట్లకు వెళ్లి మాట్లాడిరి. 9 గంటలకు టవున్ హాలులో బహిరంగసభ ఏర్పాటు చేయబడెను. శ్రీ పైడా వెంకటనారాయణగారు, పట్టణప్రజల తరఫున స్వాగతమొసగిరి. సర్ విజయాగారు ఆంధ్రులకు క్రొత్త చరిత్ర కలుగజేయు చున్నారని శ్రీ జన్నేటి సత్యనారాయణగారు సర్ విజయాగారి పర్యటన మొదలుకో వివరించిరి.

సర్ విజయా ప్రసంగం

సర్ విజయాగారు మాట్లాడుచు యిరవది సంవత్సరాలనుంచి కాశీలో నుండుటచే తెలుగు మాట్లాడే అభ్యాసం తక్కువైనప్పటికి తెలుగులోనే సాహసించి మాట్లాడుచున్నామని రిరి. నేను ఆంధ్రుణ్ణి కాబట్టి ఆంధ్రరాష్ట్రం రావాలని నా కోరిక అది మన జన్మహక్కు. స్వరాజ్యము వచ్చునట్లే రాష్ట్రముకూడ వస్తుంది మనమధ్యపడనక్కరలేదు. వెంకటనారాయణ జమీందారుగారి ఆతిథ్యమునకు, సౌహార్దమునకు నా వందనములు. గ్రిందటి సంవత్సరము రాయలసీమ వెళ్లాను. విశాఖపట్నం ఆంధ్రమహాసభలో రాయలసీమ ప్రతినిధులు మనపై నేరారోపణము చేసి అనేక సంగతులు చెప్పారు. అవన్ని అతిశయోక్తులేమోనని మొదట తోచినది. కాని రాయలసీమలో నేను సంచారము చేసినప్పుడు అక్కడ స్నేహితులను కలుసుకొన్నప్పుడు వారు చెప్పినదేమంటే "మీ వాళ్లు (కోస్తా జిల్లాలవారు) ఏమైనా తీసుకుంటారు. మీమీద ప్రేమలేదు. మాటాట వినరు." అని. నేను చెప్పినదేమంటే "అలాగనకూడదు. మనం ఒకింటివాళ్లము. అన్నదమ్ములము." అని క్రిందటి ఆంధ్రమహాసభ జరిగినప్పుడు నేను జ్ఞాపకానికి రాయలసీమ వారికిస్తానని వాగ్దానము చేశాను. మనకు ఆంధ్రరాష్ట్రం ఐకమత్యంవల్ల వస్తుంది. దత్తమండలాలు వదలేస్తే చిన్న రాష్ట్రము ఏం చేసుకుంటాము. రెవిన్యూ బడ్జెటుతో మనకు రాష్ట్రము అక్కరలేదు. దత్తమండలాల గురించి గవర్నరుతో రెండు మూడు సార్లు మాట్లాడినప్పుడు "దత్తమండలాలవి వితోలేవు" అని వారన్నారు. దానికి నేను "అట్లు కాదు. మేము అన్నదమ్ములము. తెలుగు భాష మాట్లాడేవాళ్లు ఎక్కడి వున్నా ఒకటే. కుటుంబకలహాలు సర్దుబాటు చేసుకుంటాం" అని చెప్పాను. బ్రిటిషువారు యిక్కడ నిలకడగా వుండడానికి మనలోమనకు దెబ్బలాటలే వారికి ప్రధానము.

'అస్పృశ్యతదీ ఐకమత్యంలేదు'

రెండు సంవత్సరాలనుంచి ఆంధ్రుల నాడి ఎలావున్నది నేను తెలుసుకుంటున్నాను. మనకు ఏమీ ఐకమత్యములేదు. మనలో మనకు అసూయ ఉంది. నేను చూశాను, ఢిల్లీ, లాహోరు మొదలైన ప్రదేశాలలో అరవవారు రోజూ సాయంకాలము కలుసుకొని యిష్టాగోష్ఠి జరుపుతారు. మన వాళ్లు అలాకలుసుకోరు. మనకు జనాభా, విద్య ఉంది. కాని ఐకమత్యములేదు ఐకమత్యమువస్తే ఎవరు రాష్ట్రము యివ్వనని అనగలరు మన హక్కు మనం నిలబెట్టుకుంటాము ఇప్పుడర్యోగ్యతలున్నట్లు రాయలసీమలో ఒక కమిటీ నేర్పరచి వారి కిష్టంవచ్చినకరితిని కర్చుపెట్టిస్తాము. మనయొక్క సమర్థతను తెలియజేయాలి. కాబట్టి విరాళాలందరు కొద్దో, గొప్పో యివ్వాలి. ఒకరిద్దరు పెద్ద మొత్తాలిస్తే చాలదు. నాకు ప్రత్యేక వ్యక్తుల విరాళాలకంటె, ప్రజల విరాళాలు ఎక్కువకావాలి. మన మందరము ఒకరిలాగే వుండాలని రాయలసీమవారికి తెలియజేయాలి.

ఉపన్యాసము ముగించుచు సర్ విజయాగారు తమకుచేసిన గౌరవమర్యాదలకు వందనము లర్పించిరి. తమ స్వగ్రామమైన విజయనగరంలో రు. 10,000/-బు వసూలు చేసినట్లు చెప్పిరి. కరువు అన్నిచోట్ల ఉందని కొంతమంది అంటున్నారు. అది న్యాయము కాదు. దత్తమండలాలలో వున్నంత కరువు యిక్కడ లేదని మీరు ఒప్పుకోక తప్పదు. విద్యార్థులు ముందు ఆంధ్రరాష్ట్రం వస్తే అనుభవించేవారు. యీ విషయమై ఎక్కువ శ్రద్ధవహించాలని హెచ్చరించిరి.

దివాన్ బహదూర్ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తినాయుడుగారు సర్ విజయగారికి తిరిగి శ్రమపడి పనిచేయుచున్నందుకు వందనములు సమర్పించిరి. సర్ విజయగారు కోరినప్రకారము అందరు విరాళాలు యివ్వవలసినదిగా విజ్ఞాపనచేసిరి.

శ్రీ పైడా వెంకటనారాయణగారి మాట్లాడుచు సర్ విజయాగారు సాయంకాలము 6 గంటలవరకు కాకినాడలో నుండు దినియు 5 గంటలకే వసూళ్ల వివరాలు, మొత్తం టవున్ హాలులో తెలియజేసెదమని యు చెప్పిరి. విద్యార్థులు యింటింటికి తిరిగి రాయలసీమ క్షామనిధికి సొమ్ము వసూలు చేసి సర్ విజయాగారికి పంపెదమని వాగ్దానము చేసినట్లు ప్రకటించిరి. విశాఖపట్నం జిల్లా అనకాపల్లిలో రు 2,702 వసూలయ్యెను. మొత్తం రు 15,000/- విశాఖపట్నము జిల్లాలో వసూలయ్యెను.

ఆలమూరు వసూళ్లు

ఆలమూరు, జూలై 14:—

శ్రీ విజయనగరం మహారాజ కుమార్ సర్ విజయ, జెన్నేటి సత్యనారాయణ నరసింహదేవర సత్యనారాయణగార్లు యీనాటి పొద్దున్న 10 గంటలకు ఆలమూరు వచ్చారు. ఆలమూరులో గ్రామాల బాంకి (రూరలు బాంకి) భవనానికి యెదుటనున్న మైదానంలో 2000 మంది ప్రజలు సమావేశమైనారు. సర్ విజయాగారి దర్శనంచేసే నిమిత్తం చుట్టుపట్ల గ్రామాలనుంచికూడా మిక్కిలి హెచ్చుమంది యీనాటి ఆలమూరు వచ్చారు.

సభలో నరసింహదేవర సత్యనారాయణగారు మొదట వుపన్యసించారు. సర్ విజయగారిని జెన్నేటివారినిగురించి వీరుసభలో చెప్పారు. రాయలసీమ నిధికి ప్రజలు ఉదారభావంతో ధనమునియ్యవలెనని కోరారు.

రాయలసీమలోని గ్రామాలలో ప్రజలు కరువువల్ల చాలా దారుణముగాని కష్టాలనుభవిస్తున్నారు. సముద్రతీరంలోవున్న ఉత్తర సర్కారులు మొదలైన జిల్లాలలోని ఆంధ్రులు యీ నిధికి ముఖ్యంగా భూరివిరాళములను యియ్యవలెననిన్నీ యీ యుద్దేశంతోశే తాను సంచారం చేస్తున్నాననిన్నీ సభలో సర్ విజయగారు చెప్పారు. తరువాత సభలో చాలామంది యీ నిధికి ధనమునిచ్చారు.

ఆలమూరు, జూన్నాడ, తాళ్ళపేశ్వరం గ్రామాలవారు చెరి 116 రూపాయిలు(348) దర్భశయనం వెంకటేశ్వరు, నరసింహదేవర సత్యనారాయణగార్లున్ను, సీతారామ రైసు మిల్లువారున్ను చెరి 116 రూపాయిల(348) చింతలూరు గ్రామస్థులున్ను, ఆలమూరు సహకారసంఘం వుద్యోగులున్ను చెరి 58 రూపాయలు (116) రామచంద్రపురం రాజుగారు 200 రూపాయలు కృత్తివెంటి పెద్దరాజుగారు 100 రూపాయలు సంకా రాజుగారు 50 రూపాయిలు పెరిచేరు పిచ్చి ఆసుపత్రి వుద్యోగులు 25 రూపాయిలు మొత్తం 1147 రూపాయలు లభించాయి.

రాజమహేంద్రవరంలో 2510 రూపాయిలు

రాజమండ్రి, జూలై 15:—

నిన్నరాత్రి రాజమండ్రిలో వీరేశలింగం పురమందిరంలో బులుసు సాంబమూర్తిగారి అధ్యక్షతకింద బహిరంగసభ జరిగింది. రాయలసీమ కరువునిధికి రాజమహేంద్రవరం పౌరులు అత్యధికంగ ధనసహాయం చెయ్యవలెనని కోరుతు సభలో సర్ విజయగారు గంధీ గోపన్యాసంచేశారు. అవసరాల రామారావు వెంకటవాడ నరసింహం, ఎస్. సత్యనారాయణ, శ్రీమతి పి. కమలాదేవిగార్లు మొదలైనవారుకూడా సభలో ఉపన్యసించారు సర్ విజయగారికి యీనిధి నిమిత్తం సభలో 2510 రూపాయలను సమర్పించారు.

సర్ విజయగారు రామచంద్రపురం తాలూకాలో ఆలమూరు తాళ్ళపేశ్వరం మొదలైనగ్రామాలలో సభలలో ఉపన్యాసాలను చేశారు. ఈనిధికి రామచంద్రపురం తాలూకాలో మొత్తం 1500 రూపాయిలు లభించాయి.

కృష్ణాజిల్లాలో సర్ విజయగారి సంచార కార్యక్రమం

మచిలీపట్టణం, జూలై 15:—

సర్ విజయగారు ఎల్లుండి 17 వ తేదీ ఉదయమున ఏలూరునుంచి బయలు దేరి నూజివీడు చేరతారు. నూజివీడులో మధ్యాహ్నం భోజనాలయాక కారులో బయలుదేరి ఆనాడు మధ్యాహ్నం 3 గంటలకు గుడివాడ వస్తారు. సాయంకాలం 4½ గంటలకు పెడనవస్తారు ఆనాడు సాయంకాలం 6 గంటలకు మచిలీపట్నం వస్తారు. మచిలీపట్నంలో ఆనాడు రాత్రి 7 గంటలకు బహిరంగసభలో సర్. విజయగారు వుపన్యసిస్తారు. రాత్రి 8½ గంటలకు వచ్చినవారితో సంభాషిస్తారు. తరువాత చూడదగినస్థలాలను చూస్తారు ఆనాడురాత్రి మచిలీపట్నంలోనే నిద్రిస్తారు.

18 వ తేదీన ఉదయము 6 గంటలకు పీరు ట్రేయిలులో మచిలీపట్నంనుంచి జెజవాడకు బయలు దేరుతారు. గుడివాడలోను పెడనయందు గ్రామస్థులు రాయలసీమనిధి నిమిత్తం సర్. విజయగారికి ధనమును యిస్తారు. మచిలీపట్నంలో నూరుమంది వాలంటీరులు వరుసగా మూడురోజులు యీ నిధికి ధనమును వసూలు చేస్తారు.

(మా విలేఖరుల వద్దనుండి)

రైలుప్రమాదం

ఆంధ్రవాణిజ్యసంఘ తీర్మానం

మదరాసు, జూలై 15:—

ఆంధ్రవాణిజ్యసంఘం కార్యనిర్వాహకవర్గంవారు గుంటకలు రైలుప్రమాదమునందు చనిపోయిన వారి కుటుంబాలకు సానుభూతి తెల్పుచు, ప్రభుత్వంవారు వెంటనే బహిరంగ విచారణ జరపవలెనని కోరుచు తీర్మానించి రైల్వే బోర్డు కార్యదర్శికి లేఖ వ్రాసిరి.

కోర్టులో అరెస్టుచేస్తే కోర్టుధిక్కారమా?

కలకత్తా హైకోర్టులో వేర్వేరు తీర్పులు

'పోలీసు ఉద్యోగులు ప్రజాసేవకుల మనే విషయం మరచిపోతూ ఉంటారు'

కలకత్తా, జూలై 14:—

అసెంబ్లీసభ్యులను శివనాథబానర్జీ అను నతడు నేడు విచారణతీసుకుండా నిర్బంధములో ఉంచబడెను. అతని విషయంలో సక్రమ న్యాయవిచారణ జరుగవలెననియు, అతడు నిందితుడని నిర్ణయింపబడేవరకు విడుదలచేయబడవలెనని సక్రమ న్యాయవిచారణకై విషయము కలకత్తా హైకోర్టులో దాఖలుచేయబడెను. గత జూలు 3 వ తేదీన ఆ పిటిషను విచారణ చేయబడినప్పుడు శివనాథబానర్జీని సక్రమ న్యాయవిచారణ చేయకుండా నిర్బంధములో ఉంచుటకు వీలులేదనియు విడుదల చేయవలసియుండెనని హైకోర్టు న్యాయమూర్తులు తీర్పుచెప్పిరి. కాని కోర్టువారు తీర్పు చెప్పిన వెంటనే కోర్టుధిక్కారనంలో శివనాథబానర్జీ ఉండగానే తిరిగి పోలీసువారిచే అరెస్టుచేయబడెను. కోర్టువారు విడిచిపెట్టవలసినదని ఉత్తరవు చేసిన వెంటనే కోర్టువారి ఎదుటనే తిరిగి అతనిని అరెస్టుచేయడం కోర్టువారి అధికారమును ధిక్కరించుటయై యున్నదనియు, అరీతిగా అరెస్టుచేయుంచుటకు కారకులైన బెంగాలుప్రభుత్వపు చీఫ్ సెక్రటరీయగు జే. ఆర్. బ్లైయుగారు కోర్టుధిక్కార నేరమునకు పాత్రులనియు అందుకై వారిని ఎందుకు దండించకూడదో సమాధానం వారు చెప్పుకోవలసియున్నదనియు శివనాథబానర్జీ గారిభార్య ఒకనోటీసు జారీచేయుటకు కోర్టు ఉత్తరువు పొందెను.

అసెంబ్లీసభ్యులైన నిహారేందుదత్తమజుందారుగారుకూడా ఇదేవిధముగా నిర్బంధితులై యుండగా సక్రమన్యాయవిచారణలేకుండ వారిని నిర్బంధించి ఉంచరాదని గత జూలు 3 తేదీన కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి తీర్పుచెప్పియుండెను. ఆ తీర్పు ప్రకారంగా అతడు విడుదల చేయబడినవాడై న్యాయమూర్తుల విచారణ మందిరములో నుండి బయటకురాగానే పోలీసు ఇన్‌స్పెక్టరైన సయ్యదు హుస్సేను వచ్చి కోర్టుభవనంలోనే నిహారేందుదత్తముజుందారుగారిని తిరిగి వెంటనే అరెస్టుచేసెను. ఇది కోర్టుధిక్కార మనియు అందుచేత ఆ రీతిగా జరిపించినందుకు పోలీసు డిప్యూటీ కమీషనరు అసుబానర్జీగారు కోర్టుధిక్కార నేరమునకు ఎందుచేత పాత్రులుకారో సమాధానము చెప్పవలసినదిగా ఒక అర్జీరు జారీచేయబడెను.

ఈ విధంగా వారు కోర్టుధిక్కారమును చేసినట్లుగా భావించినవారు అందుకు సమాధానం చెప్పవలసినదిగా అర్జీరు జారీచేయుట న్యాయమా అన్యాయమా అనే విషయమై కలకత్తా హైకోర్టులోనే స్పెషలుబెంచి ఎదుట విచారణకు వచ్చెను. ఈ విషయమై విచారణచేసిన మాన్యులు న్యాయమూర్తులలో ప్రధాన న్యాయమూర్తియైనన్ను న్యాయమూర్తి ఖండ్కరుగారున్ను ఒక్కటే గనిగా అభిప్రాయపడి తీర్పు చెప్పిరి. న్యాయమూర్తి మిత్రగారు మాత్రము భిన్నాభిప్రాయులై అట్టివర్యకేవలము కోర్టు ధిక్కారమే యని తీర్పు చెప్పిరి.

ప్రధాన న్యాయమూర్తి తీర్పు

ప్రధాన న్యాయమూర్తి తన తీర్పులో ఇట్లు చెప్పెను:—నిహారేందు దత్తు ముజుందారుగారిని కోర్టుభవనములోనే పోలీసు ఇన్‌స్పెక్టరగు సయ్యదు హుస్సేనుగారు అరెస్టు చేసిరి.

న్యాయమూర్తులు కూర్చుండేగది గుమ్మము బాటి ముజుందారుగారు వసారాలోకి వెళ్లగానే అరెస్టుచేసిరి. అరెస్టు చేసినప్పుడు పోలీసు ఇన్‌స్పెక్టరు అరెస్టు వారంటును చూపించియుండలేదు అతని వకీలుకు మాత్రం డిప్యూటీ పోలీసుకమీషనరుగారు వారంటు కాగితమును చూపించిరి.

ఈ అరెస్టులు జరిగినప్పుడు కోర్టులో న్యాయమూర్తులు తను న్యాయపీఠములైన కుర్చీలనుండి లేచివెళ్లియుండిరి.

కోర్టుఆవరణలో (కోర్టుభవనంలో) ఎవరినైన అరెస్టు చేయకూడదనే విషయం నేను అంగీకరింపను. కోర్టులోనికి సివిలు వ్యవహారాలనిమిత్త వచ్చేవారిని అరెస్టు చేయరాదు గాని, క్రిమినలు వ్యవహారసందర్భములో కోర్టు ఆవరణలోను కోర్టు భవనంలోను అరెస్టులు చేయవచ్చును. కాబట్టి ఈ అరెస్టులు నిషేధింపబడేవి కావు.

భారతదేశ పరిపాలనలలో శత్రువులు పాంచియున్నారు. ఇట్టిసందర్భంలో దేశంలోని శాంతిరక్షణకై ఇటువంటి అసాధారణ యుద్ధపరిస్థితులలో తగిన కారణము లుండుటవల్లనే వారు అరెస్టుచేయబడియుందురుగాని కోర్టువారి అధికారమును ధిక్కరించ వలెననే దురుద్దేశంతో అరెస్టుచేసియుండరు.

ముజుందారుగారిని అరెస్టు చేసినప్పుడు సయ్యదు హుస్సేనుగారు చాలా అమర్యాదగా ప్రవర్తించియుండుట విచారకరమైన విషయమే. ముజుందారుగారిని అరెస్టుచేయడం న్యాయసమ్మతమే. ముజుందారుగారిని గౌరవంచేస్తే అది కోర్టు ధిక్కారంకాదు అది ముజుందారుగారికన్న పోలీసువారికిన్ని సంబంధించినవ్యవహారతిగాదా గాఉంటుంది.

న్యాయమూర్తి మిత్రగారు అభిప్రాయం

మిత్రగారు భిన్నాభిప్రాయులై యీ క్రిందిరీతిగా తీర్పు చెప్పిరి. ముజుందారుగారు అరెస్టుచేయబడిన సమయమందు వారిని అరెస్టుచేయుటకై సిద్ధంగా వుండవలసిన అరెస్టువారంటు కాగితాలు తయారుగాలేవు ముజుందారుగారిని హైకోర్టు న్యాయమూర్తుల విడుదలచేసిన వెంటనేపోలీసువారు వారంటులేకుండా అతనిని అరెస్టుచేయడం కోర్టుధిక్కారమే అవుతుంది. హైకోర్టువారి అధికారంకంటె పోలీసువారి అధికారమే ఎక్కువైనదన్నట్లుగా పోలీసువారు ప్రవర్తించారు. మిగిలిన యిద్దరు న్యాయమూర్తులు యీ వ్యవహారంలో నాతో ఏకీభవించక భిన్నాభిప్రాయులైనారు గనుక సదరుకోర్టు ధిక్కారం చేసినవారికి శిక్షఏమి విధించవలెనే విషయమై నేను నిర్ణయించుటకు అవకాశంలేదు.

పోలీసు ఉద్యోగులు తాము ప్రజాసేవకుల మనే మాటగమనించి ప్రవర్తించలేదు. దస్తు ముజుందారును సయ్యదు హుస్సేను గారు అరెస్టుచేసినప్పుడు కొంత బలాత్కారం చేసిరి. కాని వారి బలమును ప్రయోగించవలసిన సందర్భం అదికాదు. అట్టి ప్రవర్తనకై వారు కించిత్తు పశ్చాత్తాపమును కూడా తమ వాగ్మూలములలో తెలియబరచియుండలేదు.

న్యాయమూర్తి ఖండ్కరుగారు

న్యాయమూర్తి ఖండ్కరుగారు ప్రధాన న్యాయమూర్తితో ఏకీభవించి తీర్పుచెప్పిరి. కాని పోలీసు ఉద్యోగులు ప్రభుత్వమువారి నేతలమనే విషయం గ్రహించకుండా దౌర్జన్యంగా తరచు ప్రవర్తిస్తూ ఉండడం చాలా దూష్యమని మేము గర్హించుచున్నాము. తీలాగున పోలీసు అధికార్లు ప్రవర్తించడం వారిపేరు ప్రతిష్ఠలకు కూడా చాలా భంగకరం. ముజుందారుగారి హోదాను గమనించకుండా పోలీసు ఇన్‌స్పెక్టరు అను సయ్యదుహుస్సేను చాలా అమర్యాదగా ప్రవర్తించినారు.

ఫ్రెంచిప్రజల రాజ్యాధికారం

రూజువెల్టు అధ్యక్షునిసందేశం

వాషింగ్టన్, జూలై 14:—

నేడు బాస్టిల్ దినోత్సవం సందర్భమున ఫ్రెంచిప్రజలకు రూజువెల్టు అధ్యక్షుడు సందేశం నొసగుచూ ఫ్రాన్సును మళ్లీ జయించినపుడే ఫ్రెంచిప్రజలకు రాజ్యాధికారము యుండగలదనియు, అట్టి ప్రభుత్వమునే అమెరికా అమోదించుననియు దెలిపిరి. ఫ్రెంచి రాజ్యాధికారము ఫ్రాన్సుప్రజలకే సున్నవరి. ప్రస్తుతమున ఆ ప్రజలు శత్రువు బంగిమున నున్నారు. మిత్రదేశాలవారును బయటయుండే ఫ్రెంచివారును ఫ్రాన్సుబంధవిముక్తి కార్యమును సాధించి ఫ్రాన్సుకు స్వాతంత్ర్యం కలుగచేయుదురు.

ఫ్రెంచి జాతీయకమిటీ పట్ల బ్రిటిషు వైఖరి

వెస్టమినిస్టరు, జూలై 14:—

ఫ్రెంచి జాతీయకమిటీని బ్రిటిషుప్రభుత్వం ఆమోదించెనా యని కామన్సుసభలో చేయబడ్డ ప్రశ్నకు ఈడెనుగారీవాళ్ళు యిట్లు బదులు చెప్పిరి. లాంఛనముగా ఫ్రెంచి జాతీయకమిటీకి ఎంతవరకు అమోదమివ్వాలనే విషయమై బ్రిటిషుప్రభుత్వ మెట్టి నిర్ణయమునకు ఇంకారాలేదు. ఇప్పటికి అనమిటీపట్ల బ్రిటిషుప్రభుత్వం సౌజన్యభావ సౌహార్దభావం కలిగియుండుచున్నది. అక్సిసుకు ప్రతికూలంగా పనిచేయు ఫ్రెంచివారందరిని ఏకముగా కలిపే కార్యములో బ్రిటిషు ప్రభుత్వము ఫ్రెంచికమిటీ అధికారమునకు సర్వవిధముల తోడ్పడుచున్నది.

లండను, జూలై 14:—

జనరలు డిగోలు త్వరలో లండనుకు రాగలరని అధికారరీత్యా యీనాడు తెలుపబడుచున్నది. వారు అనేక ముఖ్యసంస్థానములలో పాల్గొనగలరు.

చైనాయుద్ధం:

లించ్వానుకు ఈశాన్యమున తీవ్ర పోరాటం

చుంకింగ్, జూలై 14:—

యున్నాన్ప్రదేశము పైరితిభాగమున ముఖ్యమైన లించ్వాన్ నగరమునకు ఈశాన్యమునను దక్షిణ ప్రాంతమునను పోరాటం దారుణముగా జరుగుచున్నదని యీ రాత్రి వెలువడిన జపాన్ యుద్ధకార్యాలయ ప్రకటన తెలుపుచున్నది. హైనాన్ ద్వీపంపై జపానుసేన లీ భాగమందు కొత్తదాడి సాగిస్తున్నారు.

టెంగ్‌టెంగ్ తటాకం పశ్చిమమున యూంగ్పింగ్ దక్షిణపు ఒడ్డులో కుంగానకు యీశాన్యమందు జపానుసేనల దాడులన్నీ ప్రతిఘటింపబడెను.

ముద్దులొలుకు ముఖారవిందము

• మీరు యెన్నడును బడయజాలని గొప్ప ఆస్తి ముద్దులొలుకు ముఖారవిందము.

జేపనూనెతో చేయబడిన మార్గోసబ్బు ఒక్కటే నిజమైన సబ్బు. జేపనూనె చర్మమునకు అనూల్యమైన తైలమని చర్మ నిపుణుల ఉద్దేశము.

ప్రతిరోజు మార్గోసబ్బును వాడి మీ ముఖలావణ్యమును కాపాడుకొనుడు.

మార్గో సబ్బు

టాయిలెట్ & మెడిసినల్

కలకత్తా కెమికల్

మరొక జయప్రదమైన సంవత్సరం

1942 సంవత్సరములో

క్రొత్త వ్యాపారం

రూ. 9,50,00,000 లకు మించినది

ఇండియాలో గొప్పదియు, బలిష్ఠమైనదియు నగు ఈ జీవిత భీమాసంస్థ గావించుచున్న సేవ, రక్షణలయందు గల ప్రజావిశ్వాసము, ఆదరణాభివృద్ధికి యిదే నిదర్శనము

ఓరియంటల్

గవర్నమెంటు సెక్యూరిటి లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.

ఇండియాలో స్థాపితము, 1874. హెడ్డాఫీసు : బొంబాయి.

బ్రాంచి ఆఫీసులు:-ఓరియంటల్ బిల్డింగ్సు, అక్కౌంటెంట్ వీధి. జి.టి. మద్రాసు. "గ్రేస్ విల్లా", స్టేషన్ రోడ్డు, గుంటూరు.

అరవింద

వస్త్రములు ధరించుటకు నాజూకైనవి

అవి భారతీయ వస్త్రములలో ప్రఖ్యాతి చెందినవి

చీరెలు, ధోవతులు, షర్టింగులు, ట్విల్లులు, క్రేప్స్, పాప్లిన్లు, టైసూక్సు, లాన్స్, మల్లులు, డోరియాలు, వాయిల్సు మొదలైనవి.

కొనేటప్పుడు ఈ మార్కు

గమనించండి

AVI

అనుభవ హోమియోపతి వైద్య చింతామణి

ఇందు రోగనిదానము, వస్తుపరీక్షిక, చికిత్సావిధానము, ఇంజెక్షన్ వైద్యవిధానము, అనుభవ చికిత్సలు సేటతెలుగులో వ్రాయబడినవి. ఈ గ్రంథము దగ్గరయున్న ప్రతివారును వైద్యము చేసుకొనవచ్చును. నిరపాయకరమగు ఔషధములు. స్వల్పధరలు. రు 0-1-8 మందుతో 100 మంది రోగులకు ఔషధమియ్యవచ్చును. ఇయ్యది హోమియోపతివైద్యశాలవారి పాఠ్యగ్రంథము. దీని వెల రు. 3/-కొలది ప్రతులుమాత్రమేగలవు. N. B. వచ్చేవెలనుండి పుస్తకము వెల హెచ్చింపబడును.

హోమియోపతి మెడికల్ హాల్, కింతాడకోటపాలెం పోస్టు, విశాఖపట్నం జిల్లా.

తావలేను

సిగరెట్ల యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతి పట్టణములోను యేజంట్లు కావలెను. ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు పోస్టేజికి ప్యాకింగుకు. 9 అణాలు పంపుడు. వీ. పి. పి. గా పంపబడవు. B (2-62)

FEDERAL (INDIA) CIGARETTES MANUFACTURING CO. P. B. 330, LAHORE.

కాశ్మీర్

దగ్గులఅమోఘనివారిణి

తిరుత్తణిలో ఆడికృత్తిక తెప్పోత్సవము

తిరుత్తణి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి ఆడికృత్తిక తెప్పోత్సవము 1948 జూలై నెల 26 తేది మొదలు 30 తేది వరకు 5 రోజులు వైభవముగ జరుగును. జూలై 26 తేదీన కృత్తిక. గె. దొరస్వామినాయుడు, యెక్సిక్యూటివ్ ఆఫీసర్.

రూ. 1000 బహుమానము

ఋతుస్రావం

హెన్రీ లైఫ్ పిల్సు వారణంవల్ల యెంతకాలం మయిగా అగిపోయిన ఋతుస్రావమైనా ఒక్కరోజులో సరిచేసి, నెలనెలకు ముట్టు అయ్యేటట్లు సుదర్శనము. వెల రు. 5-8-0. ఇ. పి. ఛార్జీ అదనం. సెయ్యిట్ పిల్స్: బాల రోగులు బుతుకాలమును తీసిన వారున్నారు. వెల రు. 12-4-0. 100 కు గ్యారంటీ.

జన్మనిగ్రహం

దంపా: విడ్డలు పుట్టకుండా వుండడానికి సమర్థమైన, సురక్షితమైన మార్గం. కాండోమ్లదాన్ చూచిరక్షుకుండు. వెల రు. 3-4. భార్యతరాం విడ్డలు పుట్టకుండుటకు చూచిరక్షుకుండు వెల రు. 7-4. లాగా గుణమియ్యలేదని తెలిపితే డబ్బు తిరిగి పంపివేయుటకు గ్యారంటీ. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను. 3 (2-79)

ఈ మందులలో నమ్మకము లేనివారికి రు. 1000 లు బహుమతి.

KAVIRAJ L. SINGHA B. R. V. B. (A. P. M.) Gwalimandi, LAHORE.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.